NEWS LINE తెలుగు

ఇది తెలంగాణం

తెలుగు దినపత్రిక

www.newslinetelugu.com

Read share follow
www.newslinetelugu.com
NewsLineTelugu
News-Line-Telangana
NewsLineTelugu
#newslinetelugu

సంపుటి-2, సంచిక - 17, పేజీలు:08 వెల:4/- హైదరాబాద్ , శుక్రవారం, 12.07.2024

గురుకులాలపై కుట్ర?







అస్తవ్యస్తంగా గురుకులాల నిర్వహణ

కల్తీ ఆహారంతో విద్యార్థుల ఆస్పత్రులపాలు

గత ఏడు నెలల్లో 232 మందికి అస్వస్థత

కల్తీ ఆహారం కారణంగా ఒక విద్యార్థి మృతి

గురుకుల హాస్టళ్లలో విద్యార్థినుల ఆత్మహత్యలు

ఇప్పటికీ ముందుకు కదలని దర్యాప్తు!

బాలెంల గురుకుల ప్రిన్సిపల్ గదిలో బీరుబాటిళ్లు

నడిరాత్రి కలెక్టరేట్‌కు వందల మంది విద్యార్థులు

రామాయంపేట గురుకులంలో

విద్యార్థులను కొరికిన ఎలుకలు

రివ్యూ చేసిన పాపాన పోని సీఎం రేవంత్

గురుకులాలను పట్టించుకోని సంక్షేమ శాఖల మంత్రులు

"దేవుడా.. ఎక్కడి నుండి ఎక్కడికి దిగజారిపోయినయ్ మన సంక్షేమ గురుకులాలు.. కాంగీయుల పాలనలో.!" ఈ మాటలన్నది ఎవరో కాదు. సాంఘిక సంక్షేమ గురుకులాలలను హిమాలయమంత ఎత్తుకు తీసుకు వెళ్లిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. ఒకనాడు తన ఆధ్వర్యంలో అత్యద్భుతమైన పనితీరును కనబరిచిన గురుకులాలు నేడు నిర్లక్ష్యానికి కేరాఫ్ అడ్రస్‌గా మారడం పట్ల తీవ్ర ఆవేదనకు గురై ఈ వ్యాఖ్యలు చేశారు. ఎక్కడ చూసినా ఫుడ్ పాయిజన్‌తో ఆస్పత్రుల పాలైన విద్యార్థులు, అభద్రతాభావంతో ఆత్మహత్యలు, విద్యాబుద్ధులు నేర్పాల్సిన వాళ్లే బీరు బాటిళ్లతో దర్శనమివ్వడం ప్రస్తుత గురుకులాల పనితీరుకు ప్రతీకగా నిలుస్తున్నాయి. అసలు పాలనా వ్యవస్థ ఉందా? అన్న అనుమానాలు కలిగిస్తున్నాయి. సంక్షేమ శాఖల మంత్రులు పట్టించుకోరు.. విద్యాశాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రీ పట్టించుకోడు. అసలా శాఖలు ఉన్నాయా లేవా? అన్న సందేహాలు కలుగుతున్నాయి?

తెలంగాణం, బ్యూరో(జూలై 11):
ఎందరికో ఆదర్శ ఆలయాలు మన గురుకులాలు. అలాంటి గురుకులాలు నేడు తీవ్ర సంక్షోభంలో ఉన్నాయి. సరైన పాలనా వ్యవస్థ లేక అస్తవ్యస్తంగా మారాయి. గత ఏడు నెలలుగా సుమారు 232 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్‌కు గురయ్యారు. వీళ్లలో ఒక విద్యార్థి మృత్యువాతపడటం విషాదం. చక్కని విద్యతో పాటు వసతి, ఆహారం కూడా అందించాల్సిన వ్యవస్థలో వాటికే కరువు వచ్చింది. ఎన్నో ఆశలతో తమ బిడ్డలను బడికి పంపుతుంటే వాళ్లు ప్రాణాలతో ఉంటారో లేదోనన్న భయాన్ని కల్పిస్తున్నాయి నేటి గురుకులాలు. గత ఏడు నెలల్లో నలుగురు విద్యార్థినులు ఆత్మహత్య చేసుకున్నారు. ఒక విద్యార్థి ఫుడ్ పాయిజనింగ్ కారణంగా చరిపోయాడు. వాళ్ల తల్లిదండ్రుల కడుపుకోతకు బాధ్యులు ఎవరు? ప్రాణాలు తీసుకు రాగలరా? దీనిపై ఇప్పటి వరకు ప్రభుత్వ స్పందన లేదు. సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గానీ, ఇతర మంత్రులు గానీ దీన్ని చర్చించే

మిగతా 2 లో

సీఎం బామ్మర్దికి రూ.400 కోట్లు..?



కాంగ్రెస్ సర్కార్ భారీ కుంభకోణం!

రూ.3వేల కోట్ల చీకటి టెండర్లు

రేవంత్ తమ్ముడికీ భాగస్వామ్యం?

మెగా కృష్ణారెడ్డికి రూ.1100 కోట్ల టెండర్!

రూ.600 కోట్లతో అయ్యే పనికి రూ.1000 కోట్లు

ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు

తెలంగాణం, హైదరాబాద్ (జూలై 11):
సీఎం రేవంత్ రెడ్డి బావమరిది సుజన్ కు రూ.400 కోట్ల కాంట్రాక్ట్ ఇచ్చారంటూ బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ ప్రెస్ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం నుండి అమృత్ పథకం ద్వారా రాష్ట్రానికి వచ్చిన రూ.3వేల కోట్ల రూపాయల నిధులను చీకటి టెండర్లు కోడ్ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకోణం చేసిందని ఆరోపించారు. శోధ, గజా, కేఎస్ఆర్ కంపెనీలకు కాంట్రాక్టు పనులు అప్పగించారని అన్నారు. ఇందులో రేవంత్ బావమరిది సుజన్ రూ.400 కోట్ల

మిగతా 2 లో



మందు ఆమ్దాని

ఎందుకు తగ్గింది..?

అధికారులపై సీఎం సీరియస్..!

సేల్స్ జరుగుతున్నా ఆదాయం ఎందుకు పెరగడం లేదు..?

అన్ని శాఖల్లో ఆదాయం పెరగాలి

ఇకపై నెల నెలా ఆదాయంపై రివ్యూ చేస్తా..

మంత్రులు, అధికారులతో సీఎం సమీక్ష



మిగతా 2 లో



డీకే అరుణకు కాంగ్రెసోళ్లు ఓటేశారు!

ఎంపీ చామల

కిరణ్ సంచలన వ్యాఖ్యలు

గాంధీభవన్‌లో కురియన్ కమిటీ భేటీ

మెదక్, మహబూబ్ నగర్‌లపై ఆరా

కీలక సమాచారాన్ని సేకరించిన కమిటీ

తెలంగాణం, హైదరాబాద్(జూలై 11):
మహబూబ్ నగర్ పార్లమెంట్‌ను కోల్పోవడంపై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ స్థానంలో డీకే అరుణ గెలుపునకు కాంగ్రెస్ ఓట్లే కారణమని వ్యాఖ్యానించారు. మహబూబ్ నగర్

మిగతా 2 లో




డక్కా కొట్టారు.. స్టార్ట్ చేశారు!


రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం బస్ స్టాండ్‌లో కనిపించింది ఈ దృశ్యం. గురువారం ఆర్టీసీ బస్టాండ్‌లోనే బస్సు మొరాయించడంతో ప్రయాణికులు డక్కా కొట్టి స్టార్ట్ చేశారు. ఇలా గ్రామాలలో, ప్రయాణం మధ్యలో బస్సులు ఆగిపోవడం షరా మామూలు అయ్యింది. ఈ బస్సులతో ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు. కళాశాలకు, పాఠశాలకు, పరీక్షలకు, కార్యాలయాలకు సమయానికి చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో బస్సుల పరిస్థితి ఇది. చాలీచాలని బస్సులతోనే ఈ అవస్థలు పడాల్సి వస్తుందని ప్రయాణికులు వాపోతున్నారు. - తెలంగాణం, ఇబ్రహీంపట్నం(జూలై 11)

ఆత్మహత్య చేసుకుంటా.. అనుమతి ఇవ్వండి!

తెలంగాణం, హైదరాబాద్(జూలై 11):
ఆత్మహత్య చేసుకోవడానికి అనుమతి ఇవ్వండి అంటూ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీజీపీఎస్సీ ఛైర్మన్ మహేందర్ రెడ్డికి గ్రూప్ 1 అభ్యర్థిని బహిరంగ లేఖ రాసింది. గత ఎనిమిదేళ్లుగా ప్రభుత్వ కొలువు కోసం ఎదురు చూస్తున్న తాను మూడు సార్లు పరీక్ష రాసిన విషయాన్ని లేఖలో పేర్కొంది. రెండు సార్లు బోర్డు తప్పువల్ల పరీక్ష రద్దు అయితే.. ఈసారి జరిగిన పరీక్షలో పోటీ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో 1:100 నిష్పత్తి ప్రకారం పరీక్షలు జరపాల్సిందిగా కోరుకుంటున్నామని లేఖలో తెలిపింది. పక్క రాష్ట్రంలో ఎలాంటి న్యాయపర చిక్కులు లేని దానికి మన రాష్ట్రంలో ఉన్న అభ్యంతరాలు ఏంటని ఆమె ప్రశ్నించింది. కాంగ్రెస్ గెలుపు కోసం తాము పని చేసిన విషయాన్ని గుర్తు చేసింది. ఈ రోజు మా పరిస్థితి అడ్డా కూలీలు, చదువురాని సన్నాసులని వాపోయింది. ఇప్పుడు తమ దగ్గర మిగిలినవి మా ప్రాణాలు మాత్రమేనని తెలిపింది. తమ వయస్సు, ఆర్థిక పరిస్థితి, సమయం అన్నీ చేయిదాటిపోయాయని లేఖలో రాసుకొచ్చింది.

"శారీరకంగా మేం బతికి ఉన్నాం.. మానసికంగా ఎప్పుడో చనిపోయాం. రెండుసార్లు బోర్డు తప్పు కారణంగా మా విలువైన సమయాన్ని కోల్పోయాం. ఈసారి అన్నీ సక్రమంగా ఉన్నాయనుకుంటే పరీక్షా తేదీలను వాయిదా వేసి పోటీ పెరిగేలా చేశారు. దీనికి బాధ్యులు ఎవరు? మీరే కదా.. అయినా మాకు, మా పోరాటానికి రాజకీయ రంగు పులిమి అవహేళన చేస్తున్నారు. మీ చుట్టూ ఉన్న, మా ఓట్లతో ఎమ్మెల్సీలుగా ఎన్నికైన వాళ్లకు, మమ్మల్ని ఎరవేసిన వాళ్లకు మీరు చాలా పదవులు ఇచ్చారు. మా ఇంట్లో వాళ్లకి ముఖాలు చూపించలేకపోతున్నాం. ఇంకా చదివే ఓపిక లేదు. దయచేసి మా మనవి ఆలకించండి ముఖ్యమంత్రి గారు.!" అని లేఖలో పేర్కొన్నారు సదరు అభ్యర్థిని.







ప్రజలపై దాడులు చేయడమే ప్రజాపాలనా?

నిరుద్యోగులను దగా చేస్తున్న రేవంత్ రెడ్డి

పోలీసుల దాడిలో గాయపడ్డ వారికి కేటీఆర్ పరామర్శ

బీఆర్ఎస్‌వీ పోరాట పటిమ అద్భుతమని ప్రశంస

అగ్రనాయకత్వం అండగా ఉంటుందని భరోసా!

సర్వనాశనం అయిపోతరు..!

రేవంత్ కు జోగినీల శాపనార్థాలు



తెలంగాణం, హైదరాబాద్ (జూలై 11): సీఎం రేవంత్ సర్కార్ పై జోగినీలు శాపనార్థాలు పెట్టారు. బుధవారం బాల్కంపేటలో భోనాల జాతర నిర్వహించారు. అయితే ఏర్పాట్లు సరిగా లేవని జోగినీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమ్మవారి వద్ద బ్యాండ్ ఏర్పాటు చేయలేదని, బాజాలు లేవని మండిపడ్డారు. రథోత్సవం కూడా నిర్వహించలేదని అన్నారు. పైపై మెరుపుల కోసమే ఏర్పాట్లు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము ఎంతో నిష్టతో పూజలు చేస్తామని..ఉపవాసంతో భోనాలకు వస్తే సంతోషం లేదని అన్నారు. మనసుతో ఏర్పాట్లు చేయాలని

మిగతా 2 లో

మాకు టీచర్లు కావాలి 3 లో

'వెలుగు'ను బూడిద చేసిన నిరుద్యోగులు 2 లో





మరో ఇద్దరు రైతుల ఆత్మహత్య

తెలంగాణం, జనగామ (జూలై 11):
రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. పంటలు సరిగా పండక, సమయానికి రైతు భరోసా అందక రైతులు అప్పులపాలు అవుతున్నారు. ఈ నేపథ్యంలోనే వేరే దారిలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. గురువారం రాష్ట్రంలో వేరు వేరు ప్రాంతాల్లో ఇద్దరు రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు.జనగామ జిల్లా చిల్పూరు మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన మోతె రాజు పంటలు పండించేందుకు సుమారుగా రూ.5 లక్షల వరకు అప్పు చేశాడు. ఆ అప్పులు తీర్చలేక మనోవైదనకు గురైన ఆయన పురుగుల మందుతాగి ఆత్మహత్య

మిగతా 2 లో



ప్రజలపై దాడులు చేయడమే ప్రజాపాలనా?

తెలంగాణ, హైదరాబాద్(జూలై 11):

విద్యార్థులను అధికారం కోసం వాడుకున్న రాహుల్ గాంధీ సన్నాసా.. లేక రేవంత్ రెడ్డి సన్నాసా చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల దాడిలో గాయపడిన బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకులతో గురువారం కేటీఆర్ మాట్లాడారు. ఉస్మానియా యూనివర్సిటీలో డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని నిరుద్యోగులకు మద్దతుగా నిరసన వ్యక్తం చేసిన బీఆర్ఎస్వీ నాయకులపై పోలీసులు దాడి చేసిన విషయం తెలిసిందే. దాడిని కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. విద్యార్థులను, నిరుద్యోగులను అవమానపరిచేలా మాట్లాడిన రేవంత్ వారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీ అని చెప్పి కేవలం 6 వేల అదనపు పోస్టులతో విద్యార్థులను, నిరుద్యోగులను రేవంత్ రెడ్డి దగా చేస్తున్నాడని ఆరోపించారు. ప్రజలపై దాడులు చేయడమే ప్రజాపాలనా అని కేటీఆర్ ప్రశ్నించారు. అనంతరం బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకుల పోరాట పటిమను కేటీఆర్ ప్రశంసించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మీ పోరాట పటిమను అనేక సందర్భాల్లో చూపించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ ఫిరాయింపులకు పాల్పడినప్పుడు, గ్రూప్1 మెయిన్స్‌కు 1:100 పిలవాలని, డీఎస్సీ వాయిదా వేయాలని తమ విద్యార్థి నాయకులు నిరసనలు చేపట్టారన్నారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాడుతూనే ఉండాలని కేటీఆర్ సూచించారు. ఎల్లప్పుడూ పార్టీ అగ్ర నాయకత్వం బీఆర్ఎస్వీ నాయకులకు అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు.

జాబ్ క్యాలెండర్ పేరు చెప్పి దినపత్రికల్లో పెద్ద ఎత్తున ప్రకటనలు కూడా ఇచ్చారని, రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన కాంగ్రెస్ హామీని... నిరుద్యోగులు విద్యార్థులు అడుగుతున్నారన్నారు. నిరుద్యోగులందరికీ యువకులకు రాజకీయాలను రేవంత్ అంటగడుతున్నాడు. ఆరోజు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డితో సహా అనేక మందిని విద్యార్థులు కలిశారని, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న మాతోపాటు, ఇతర పార్టీ నాయకులను కలుస్తున్నారన్నారు. ఉద్యోగాలను.. నోటిఫికేషన్లను అడిగితే వారిని అవమానపరిచేలా అడ్డగోలుగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న వారి.. తలలు పగలగొట్టడం.. వీపులు పగలగొట్టడమే ప్రజల పాలనా అని ప్రశ్నించారు. పాత అరాచకాల కాంగ్రెస్... మోసపూరితంగా కొత్త రూపంలో వచ్చిందని ప్రజలు ఆరు నెలల్లోనే అర్థం చేసుకుంటున్నారన్నారు. ఇచ్చిన హామీలు పక్కకు వదిలేసి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను కూడా రద్దు చేస్తున్నారని వాపోయారు. ఇదేమి అన్యాయమని అడిగిన వాళ్లందరిపైన కేసులు నమోదు చేస్తున్నారన్నారు. అధికారంలో లేనప్పుడు ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు వద్దన్న కాంగ్రెస్ పార్టీ... అధికారంలోకి రాగానే 7 కొత్త వాటికి అనుమతులు ఇచ్చిందని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 50 వేల ఉద్యోగాలతోని మెగా డీఎస్సీ విడుదల చేయాలని రేవంత్ రెడ్డి మాట్లాడిండు, కానీ ఈనాడు మెగా డియస్సీ మాట మర్చిపోయారన్నారు.

కానీ ఇప్పుడు కేవలం సుమారు 6000 ఉద్యోగాల అదనంగా ఇచ్చి డీఎస్సీ పేరుతో యువకులను మోసం చేస్తున్నారన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్న ప్రతి ఒక్క తెలంగాణ యువకుడు తెలంగాణ కథానాయకుడిగా నిలబడిపోతారని కేటీఆర్ అన్నారు. ఈరోజు విద్యార్థుల పై దాడులతో చేస్తున్న గాయాలు మానిపోయినా, ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని మాత్రం మర్చిపోరన్నారు. తెలంగాణ పోలీసులు అధికారులు విద్యార్థుల పైన చేస్తున్న దాడులను విద్యార్థి నాయకులు తమ డైరీలో నమోదు చేసుకుంటున్నారు. "విద్యార్థులపైన ప్రజల పైన దాడులు చేస్తున్న పోలీస్ అధికారులను, మేము తిరిగే అధికారంలోకి వచ్చినంక వదిలిపెట్టం. పదేళ్ల మన ప్రభుత్వ హయాంలో లక్ష అరవై రెండు వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం. మరో 40,000 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతూ ఉండే, అందులోంచి 30 వేల ఉద్యోగాల నియామక పత్రాలను రేవంత్ రెడ్డి ఇచ్చి మేమే ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకుంటున్నారు. విద్యార్థుల ఉద్యోగాల కోసం 95% స్థానిక రిజర్వేషన్లు కల్పించాం. పార్టీ విద్యార్థి విభాగం నుంచి అనేకమంది నాయకులను, ప్రజాప్రతినిధులుగా, చైర్మన్లుగా, మేయర్లుగా, జిల్లా స్థాయి అధ్యక్షులుగా అనేకమందిని పార్టీ తయారు చేసుకోగలిగింది. అధికారంలో ఉన్నప్పటి కంటే ప్రతిపక్షంలో ఉన్నప్పుడే విద్యార్థి నాయకుల పాత్ర కీలకమవుతుంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడగలిగే అవకాశం కలుగుతుంది. ప్రభుత్వ అన్యాయాలను అక్రమాలను ఎండగట్టవచ్చు. రాజకీయ నాయకులుగా ఎదిగేందుకు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎక్కువ అవకాశం ఉంటుంది. నిజాయితీపరులు, దమ్మున్న నాయకులు వందలు, వేలమంది ఈ పార్టీకి ఆస్తిగా ఉన్నారు. 2009 నుంచి 2014 దాకా తెలంగాణ కోసం విద్యార్థులు చేసిన గొప్ప ఉద్యమ స్ఫూర్తిని పోరాటాలను ఇప్పటి విద్యార్థులకు చెప్పేలా చేయాలి. విద్యారంగంలో జరిగే ప్రతి అన్యాయం దగ్గర విద్యార్థి విభాగం అందోళన ఉండాలి" అని కేటీఆర్ అన్నారు.

గురుకులాలపై కుట్ర?

మొదటిపేజీ తరువాయి

సాహసం చేయలేకపోయారు.

ఒకటి కాదు రెండు కాదు పదుల సంఖ్యలో ఘటనలు. రోజుకో ఘటన వెలుగులోకి వస్తూనే ఉంది. మరీ ముఖ్యంగా కల్తీ ఆహారం కారణంగా ఎంతోమంది విద్యార్థులు ఆస్పత్రి పాలయ్యారు. ఇంత నిర్లక్ష్యంగా గురుకులాలు ఉండటం తీవ్ర చర్చనీయాంశం అవుతోంది. రేపటి పౌరులను తీర్చిదిద్దే విద్యాలయాల్లో వారికి రేపు అనేదే లేకుండా చేస్తున్నారని పలువురు ఆందోళన చెందుతున్నారు. హాస్టల్‌కు పంపిస్తే విగతజీవులవుతున్న తమ బిడ్డలను చూసి తల్లిదండ్రులు దుఃఖానికి అవధులు లేవు. ఈ ఘటనలపై రేవంత్ సర్కార్ ప్రతిస్పందించకపోవడం దారుణమని వ్యాఖ్యానిస్తున్నారు. ఇది ధృతరాష్ట్ర పాలన అంటూ మండిపడుతున్నారు.

గత ఏడు నెలల కాలంలో నల్లగొండ జిల్లాలో నలుగురు, భువనగిరిలో 31 మంది, రంగారెడ్డిలో 26 మంది, వికారాబాద్ జిల్లాలో 40 మంది, నారాయణపేటలో ఒకరు, జనగామలో ఒకరు, మెదక్‌లో 35 మంది, హన్మకొండలో 40 మంది, భూపాలపల్లిలో ఒకరు, పెద్దపల్లిలో 20 మంది, నిజామాబాద్‌లో ముగ్గురు, నిర్మల్‌లో 30 మంది కల్తీ ఆహారం తిని ఆస్పత్రి పాలయ్యారు. లెక్కలు ఇంత దారుణంగా ఉన్నా పట్టించుకున్న నాథుడే లేడు. ప్రభుత్వం అసలు ఏం చేస్తుందన్న ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.

ఇక ఆత్మహత్యలు చేసుకున్న నలుగురు విద్యార్థినుల సంగతిని అందరూ మర్చిపోయారు. సూర్యపేట, భువనగిరి గురుకుల హాస్టళ్లలో జరిగిన ఈ ఘటనలు నాడు రాష్ట్రంలో తీవ్ర సంచలనం సృష్టించాయి. సూర్యపేటలో భవ్య, వైష్ణవి, భువనగిరిలో వైష్ణవి, అస్మిత బలవన్మరణాలకు పాల్పడ్డారు. ఇప్పటికీ దీనికి బాధ్యులను గుర్తించి శిక్ష వేసింది లేదు. సైకాలజిస్టులను నియమించి విద్యార్థులకు భరోసా కల్పించాల్సిన విద్యాశాఖ నిద్రావస్థలో ఉందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. తమ భయాలను దాటుకుని విజేతలుగా నిలవాల్సిన విద్యార్థులు అల్పాయుష్కులు అవుతుంటే కళ్లప్పగించి చూస్తున్నారు తప్ప పరిష్కార మార్గాలు కనుగొనడం లేదు. ఇవన్నీ ఇలా ఉంటే వసతుల కోసం రోడ్డెక్కిన విద్యార్థులు, ప్రిన్సిపాల్ వేధింపులు తట్టుకోలేక బదిలీ చేయాలంటూ కలెక్టరేట్ల ముందు ఆందోళనకు దిగుతున్న విద్యార్థులతో గురుకుల వ్యవస్థ ఎంత అధ్వాన్నంగా ఉందో అర్థం చేసుకోవచ్చని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. రేవంత్ సర్కార్‌లో విద్యాశాఖ పనితీరుకి ఇదొక నిదర్శనమంటున్నారు. ఓ సమీక్ష లేకుండా, విద్యావ్యవస్థను గాడిలో పెట్టకుండా ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆరోపిస్తున్నారు.

ఏడు నెలల్లో గురుకులాలలో జరిగిన ఘటనలు:

జూలై 11

మెదక్ జిల్లా రామాయంపేటలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో ఎలుకల స్వైర విహారం. 9వ తరగతి చదువుతున్న 12 మంది విద్యార్థినులను ఎలుకలు కరవడంతో ఆస్పత్రికి తరలించారు సిబ్బంది.

జూలై 10

బాలెంల సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు రోడ్డెక్కిన వైనం. హాస్టల్‌లో రాత్రిళ్లు గదుల్లో ప్రిన్స్‌పాల్ శైలజ, కేర్ టేకర్ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారంటూ వారిని బదిలీ చేయాలంటూ కలెక్టరేట్ ఎదుట రాత్రి ధర్నాకు దిగారు.

జూలై 06

రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత నియోజకవర్గంలోని పరిస్థితి ఇది. నేరేడుచర్ల మండలంలోని చిల్లేపల్లి పరిధిలో గల బీసీ బాలికల గురుకుల పాఠశాలలో నలుగురు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు.



ఏప్రిల్ 16

భువనగిరి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థులలో ప్రశాంత్ అనే విద్యార్థి మృతి చెందాడు.

ఏప్రిల్ 13

భువనగిరి గురుకుల హాస్టల్లో కల్తీ ఆహారంతో విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారు. ఫుడ్ పాయిజన్‌తో 40 మంది విద్యార్థులకు వాంతులు, విరేచనాలు అవ్వడంతో ఆస్పత్రికి తరలించారు.

ఏప్రిల్ 08

పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల విద్యార్థులు హాస్టల్లో బాత్రూంలు సరిగ్గా లేవని, కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ధర్నా

ఫిబ్రవరి 21

ఖమ్మం తిరుమలాయపాలెం ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పదోతరగతి విద్యార్థులకు తెలుగులో తక్కువగా మార్కులు వచ్చాయని ఉపాధ్యాయుడు లక్ష్మణ్ దస్టర్‌తో విచక్షణారహితంగా చితకబాదాడు.

ఫిబ్రవరి 18

సూర్యాపేట ఇమాంపేట బాలికల గురుకులం ఎస్సీ హాస్టల్లో ఆత్మహత్యకు పాల్పడ్డ అస్మిత.

ఫిబ్రవరి 11

సూర్యాపేట జిల్లా ఇమాంపేట బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న వైష్ణవి హాస్టల్ గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య

ఫిబ్రవరి 7

గద్వాల ధరూర్ మండలం మార్లబీడు గ్రామంలో ఉన్న గురుకుల పాఠశాలలో నాణ్యత లేకుండా భోజనం పెడుతున్నారని విద్యార్థుల ఆవేదన వ్యక్తం చేశారు.

ఫిబ్రవరి 04

భువనగిరి ప్రభుత్వ ఎస్సీ హాస్టల్లో భవ్య, వైష్ణవి అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో వార్డెన్ శైలజా రెడ్డి మీద అనుమానాలు వ్యక్తమయ్యాయి.

> **ఈ బిడ్డలకు నిజంగా ఎంత కష్టమున్నదో!**
> **సాధారణంగా అది భరించలేనిదిగా మారినప్పుడే అమ్మాయిలు రోడ్డు మీదికొచ్చి ధర్నాలు చేస్తరు. నిన్న రాత్రి సూర్యాపేట కలెక్టరేట్ ఎదురుగా వందల మంది డిగ్రీ కళాశాల అమ్మాయిలు ప్రిన్సిపాల్‌ను బదిలీ చేయాలని ధర్నాకు కూర్చున్నరు. పాపం అన్నం తిన్నరో, లేదో?**
> **వాళ్ల నిరసన పాటలతో శాంతియుతంగా సాగింది. తరతరాలుగా బహుజనులు ఈ ఆవేదనాభరిత గీతాలు పాడుతూనే ఉన్నరు.**
> **ఈ పరంపరకు అంతం లేదా?**
> **ఈ ఆందోళనలు ఆగవా?**
> **ఎన్నడు వీళ్లు ఆనందంగా బతికేది?**
> **ఎన్నడు వీళ్లు ఎర్ర బస్సుల నుండి ఎయిర్ బస్సుల నెక్కేది?**
> **ఎన్నడు రూపాయల నుండి డాలర్లను సంపాదించేది ?**
> **ఎన్నడు దినసరి కూలీలనుండి వీళ్లు కాంట్రాక్టర్లయితరా?**
> **గుడిసెల నుండి గేటెడ్ కమ్యూనిటీలలో బతికే అవకాశం వీళ్లకొస్తదా?**
> **ఈ ప్రభుత్వంలో ఎవరైనా ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పగలరా?**
> **సంక్షేమ శాఖామంత్రి గారు, తమరెక్కడ?**
> **- ఆర్ఎస్‌పీ, బీఆర్ఎస్ నాయకులు**



ఎందుకు తగ్గింది..?

తెలంగాణం, హైదరాబాద్ (జూలై 11):

మద్యంపై ఆదాయం తగ్గడంపై సీఎం రేవంత్ రెడ్డి అధికారులపై సీరియస్ అయ్యారు. సేల్స్ జరుగుతున్నా ఆదాయం ఎందుకు పెరగడం లేదని ప్రశ్నించారు. అన్ని శాఖల్లోనూ ఆదాయం పెరగాలని, ప్రతినెలా సమీక్షా సమావేశాలు ఉంటాయని హెచ్చరించారు. గురువారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్, జూపల్లి కృష్ణారావులతో కలిసి సీఎం రేవంత్ సచివాలయంలో రాష్ట్రానికి ప్రధానంగా ఆదాయం సమకూర్చే ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, స్టాంప్స్, రిజిస్ట్రేషన్లు, రవాణా విభాగాల అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు.

ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో నిర్దేశించుకున్న వార్షిక లక్ష్యాలను చేరుకోవాలంటే ప్రతి నెలా టార్గెట్ పెట్టుకుని రాబడి సాధించాలని, ఇకనుంచి ప్రతి నెలా పరిస్థితులను సమీక్షిస్తామని చెప్పారు. ప్రధానంగా జీఎస్టీ విషయంలో వాణిజ్య పన్నుల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. ఈ విషయంలో ఎవరినీ ఉపేక్షించరాదన్నారు. పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ ద్వారా వచ్చే ఆదాయం తగ్గడంపై, మద్యం విక్రయాలు జరిగినా ఆ మేరకు ఆదాయం పెరక్కపోవడం వంటి అంశాలపై ఆరా తీశారు. అక్రమ మద్యం రవాణాను కఠినంగా అడ్డుకట్ట వేయాలని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు వంటి అభివృద్ధి పనులతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగానికి పూర్తి అనుకూల వాతావరణం ఏర్పడిందన్న అంశంపై చర్చ జరిగింది. కమర్షియల్ నిర్మాణాలు, గృహ నిర్మాణాలు పుంజుకున్నాయని తెలిపారు. రాష్ట్రంలో భూములు, స్థిరాస్తుల రేట్లు భారీగా పెరిగాయని, అదే స్థాయిలో రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్ ద్వారా వచ్చే ఆదాయంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో కొనసాగించడానికి ఆదాయ వనరులను పెంచుకోవలసిన అవసరముందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రానికి ఆదాయం తెచ్చిపెట్టే విభాగాలన్నీ నిర్ణీత నెలవారి లక్ష్యాలను నిర్దేశించుకుని పని చేయాలని అధికారులకు సూచించారు. పన్నుల ఎగవేత లేకుండా అన్ని విభాగాలు కఠినంగా వ్యవహరించాలని స్పష్టంచేశారు.

సీఎం బామ్మర్దికి రూ.400 కోట్లు..?

మొదటిపేజీ తరువాయి

రూపాయల పనులు చేస్తున్నారని ఆరోపించారు. ఆయనతో పాటు రేవంత్ రెడ్డి తమ్ముడు కూడా కాంట్రాక్టుల్లో భాగస్వామ్యం అయ్యాడని వ్యాఖ్యానించారు. మేగా కృష్ణారెడ్డికి రూ.11 వందల కోట్ల రూపాయల పనులు అప్పగించారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జ్యుడిషియల విచారణ జరుగుతుంటే అదే మేగా కృష్ణారెడ్డికి రూ.1100 కోట్ల పనులు ఎలా అప్పగించారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కొడంగల్ ప్రాజెక్టు కూడా మెగా కృష్ణారెడ్డికే అప్పగించబోతున్నారని ఏలేటి మహేశ్వర్ రెడ్డి జోస్యం చెప్పారు. రూ.600 కోట్లతో అయ్యే పనికి వెయ్యి కోట్ల రూపాయలుగా ఎస్టిమెట్లు తయారు చేశారని మండిపడ్డారు.

కాంట్రాక్టర్లు 30 నుంచి 35 శాతం లెస్ వేసి టెండర్లు దక్కించుకున్నారంటే ఏం జరిగిందో అర్థం చేసుకోవచ్చని చెప్పారు. ఒక్క జీవో కూడా పబ్లిక్ డొమైన్ పెట్టడం లేదని, టెండర్ డాక్యుమెంట్స్ పబ్లిక్ డొమైన్ లో ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం నిధులను దుర్వినియోగం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడు నెలల్లో చేసిన చీకటి ఒప్పందాలకు, టెండర్లకు..విచారణకు సిద్ధమా ? కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. హెట్రో డ్రగ్స్ భూమి విషయంలోనూ, సివిల్ సప్లై అవినీతిపై విచారణ సిద్ధమా ? అని ప్రశ్నించారు. తెలంగాణలో చీకటి కోణంలో చీకటి పాలన కొనసాగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధుల దుర్వినియోగం పై CBI, ED విచారణ చేయాలని కోరుతానని హెచ్చరించారు.



డీకే అరుణకు కాంగ్రెసోళ్లు ఓటేశారు!

మొదటిపేజీ తరువాయి

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్లు బీజేపీకి పడ్డాయని, అందుకే డీకే అరుణ గెలిచిందన్నారు. ఆమెకు ఉన్న పేరు, ఆ కుటుంబానికి ఉన్న గుర్తింపు తదితర కారణాలతో కాంగ్రెస్ ఓట్లు కొన్ని అటు పడ్డాయని విశ్లేషించారు. ఇది ఇలాఉంటే, పార్లమెంట్ ఎలక్షన్ రిజల్ట్‌పై కాంగ్రెస్ హైకమాండ్ నియమించిన కురియన్ కమిటీ సమావేశం గాంధీభవన్‌లో మొదటి రోజు ముగిసింది. కమిటీ సభ్యులు ఎంపీలు, ఓడిపోయిన ఎంపీ అభ్యర్థుల నుంచి వివరాలు సేకరించారు. కలెక్ట్ చేసిన వివరాలను కురియన్ కమిటీ సభ్యులు నమోదు చేసుకున్నారు. బీజేపీకి తెలంగాణలో సీట్లు ఎలా పెరిగాయన్న అంశాలపై కురియన్ కమిటీ దృష్టి సారించింది. మహబూబ్‌నగర్, మెదక్‌లో జరిగిన పరిస్థితులపై కురియన్ కమిటీ ఆరా తీసింది. రేపు జిల్లాల వారీగా కురియన్ కమిటీ సమీక్ష నిర్వహించనుంది. డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, పోటీ చేసిన అభ్యర్థులతో కురియన్ కమిటీ భేటీ కానుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేత కురియన్ మాట్లాడుతూ.. అందరితో మాట్లాడి.. అభిప్రాయాలు తీసుకుంటున్నామన్నారు. రేపు కూడా సమావేశం కొనసాగుతుందన్నారు.



సర్వనాశనం అయిపోతరు..!

మొదటిపేజీ తరువాయి

సూచించారు. ఆలయ కమిటీ ఏం చేస్తుందని ప్రశ్నించారు. వేస్ట్ గవర్నమెంట్...వేస్ట్ పోలీసులు అంటూ మండిపడ్డారు. జోగినీలను పట్టించుకోవడంలేదని కమిటీలో తమను కూడా భాగస్వామ్యం చేయాలని అన్నారు. గత ప్రభుత్వంలో ఏర్పాట్లు బాగా చేశారని ఇప్పుడు ఏమైందని ప్రశ్నించారు. జోగినీలు ఆలయంలోకి వెళ్లి దర్శనం చేసుకోవాలంటే చాలా కష్టపడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే భోనాల పండుగ ఏర్పాట్ల కోసం ప్రభుత్వం రూ.20 కోట్లు కేటాయించిన సంగతి తెలిసిందే. దీంతో ఆ రూ.20 కోట్లు ఏమయ్యాయని భక్తులు ప్రశ్నిస్తున్నారు. కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా ఆ డబ్బును ఏం చేశారని అడుగుతున్నారు.





'వెలుగు'ను బూడిద చేసిన నిరుద్యోగులు

తమను అవమానిస్తున్నారంటూ ఆగ్రహం

మిగితా పత్రికలకూ వార్నింగ్

తెలంగాణం, హైదరాబాద్ (జూలై 11): రాష్ట్రంలో నిరుద్యోగుల నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. డీఎస్సీ పరీక్షను వాయిదా వేసి పోస్టులను పెంచాలని, గ్రూప్ 1 అభ్యర్థులను 1:100 పిలవాలని గురువారం సైతం అభ్యర్థులు పలుచోట్ల నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే అశోక్ నగర్‌లో నిరుద్యోగులు వెలుగు పత్రికను తగలబెట్టారు. ఫ్రీలాన్సర్ల పేరుతో ఆర్టికల్స్ రాయిస్తూ నిరుద్యోగుల ఆకాంక్షలను వెలుగు పత్రిక కించపరుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాబట్టి వెలుగు పత్రికను వెలుగు మంటల్లోనే కాలుస్తున్నామని కాల్చేశారు. తాము చదవనిదే ఏ పేపర్ సర్క్యులేషన్ అవ్వదని, చూడనిదే ఏ జాన్ కు డబ్బులు రావని అన్నారు.

ఇంకా ఏ మీడియా సంస్థ తమపై తప్పుడు ప్రచారం చేసినా ఇదే గతి పడుతుందని హెచ్చరించారు. ఖబడ్దార్ వెలుగు యాజమాన్యమా... నిరుద్యోగులతో చెలగాటమా అంటూ నినాదాలు ఇచ్చారు. ఇదిలా ఉంటే రాష్ట్రంలో గత కొద్దిరోజులుగా డీఎస్సీ వాయిదా వేయాలని అభ్యర్థులు కోరుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వారిపై పోలీసులు దాడులు చేసినప్పటికీ చాలా పత్రికలు, ఛానల్స్ కవర్ చేయడంలేదు. మరి కొన్ని మీడియా యాజమాన్యాలు ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ నిరుద్యోగులకు వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నాయి. ఈ నేపథ్యంలో సదరు మీడియా సంస్థలపై నిరుద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మరో ఇద్దరు రైతుల ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి

చేసుకున్నాడు. మరోవైపు భూపాలపల్లి జిల్లా కాటారం మండలం బస్వాపూరుకు చెందిన కళ్లెం లింగయ్య వ్యవసాయం చేసేందుకు రూ.4 లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నాడు. చివరికి ఆ అప్పులు తీర్చలేక, కుటుంబాన్ని పోషించే మార్గం లేక గురువారం పురుగుల మందుతాగి చికిత్స పొందుతూ కన్నుమూశాడు.



రేవంత్ సర్కారుకు హైకోర్టు మొట్టికాయలు

కుక్కల దాడులపై ఆగ్రహం

కమిటీ వేయాలని సూచన



తెలంగాణం, హైదరాబాద్ (జూలై 11): రాష్ట్రంలో వరుసగా కుక్కల దాడుల ఘటనలు చోటు చేసుకుంటున్నా ప్రభుత్వం మొద్దునిద్ర పోవడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వీధికుక్కల నియంత్రణకు చర్యలేవని మొట్టికాయలు వేసింది. రాష్ట్రంలో వీధి కుక్కల దాడులు పెరిగిపోవడంతో ఓ వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గురువారం దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం...కుక్కల నియంత్రణకు వారంలోగా కమిటీ వేయాలని ఆదేశించింది. దీనిపై ఉదాశీనంగా వ్యవహరించేవారిని వదిలిపెట్టబోమని హెచ్చరించింది. కుక్కల దాడులపై గతంలోనూ హైకోర్టు ప్రభుత్వాన్ని మందలించింది. ఈ నేపథ్యంలో వీధికుక్కల నియంత్రణకు ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలని ప్రశ్నించింది. తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదిక సమర్పించాలని ఆదేశించింది. గతేడాది హైదరాబాద్‌లోని అంబర్ పేటలో పాఠశాల విద్యార్థిపై కుక్కలు దాడి చేయగా మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి వార్త పత్రికల్లో వచ్చిన కథనాలను కోర్టు ప్రజాప్రయోజన వ్యాజ్యంగా పరిగణలోకి తీసుకుంది. గత నెలలో కూడా సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో వలస దంపతుల ఆరేళ్ల కుమారున్ని కుక్కలు దాడి చేసి చంపేశాయి. కాగా ఈ ఘటనలపై బెంచ్ ఆందోళన వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లించి బాధ్యత తీరిందని భావించవద్దని పేర్కొంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విధానాలను రూపొందించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది.

వరంగల్ జిల్లాలో దారుణం

అర్ధరాత్రి ప్రియురాలి కుటుంబంపై దాడి
ఇద్దరి హత్య, మరో ఇద్దరికి గాయాలు
బాధితులను పరామర్శించిన బీఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి
రాష్ట్రంలో అమ్మాయిలకు భద్రత లేదని ఫైర్



తెలంగాణం, వరంగల్ (జూలై 11): వరంగల్ జిల్లాలో బుధవారం అర్ధరాత్రి దారుణం చోటు చేసుకుంది. చెన్నారావుపేట మండలం 16 చింతల తండాలో బానోతు శ్రీను, బానోతు సుగుణ దంపతులు హత్యకు గురయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...బానోతు శ్రీను, సుగుణ దంపతుల కుమార్తె దీపికను కొన్ని నెలల క్రితం మేకల నాగరాజు అలియాస్ బన్నీ ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. కుటుంబ సభ్యులకు చెప్పకుండా వీరు ఇంటి నుండి పారిపోయి వివాహం చేసుకున్నారు. పెళ్లైన రెండు నెలలకే వీరి మధ్య మనస్పర్ధలు రావడంతో పెద్దల సమక్షంలో విడిపోయారు. ఆనాటి నుండి దీపిక తల్లి దండ్రుల వద్దనే ఉంటోంది. ప్రేమించి పెళ్లి చేసుకున్న తన ప్రియురాలిని ఆమె కుటుంబ సభ్యులే దూరం చేశారని నిందితుడు బన్నీ వారిపై పగ పెంచుకున్నాడు. ఈ నేపథ్యంలోనే బుధవారం అర్ధరాత్రి 1:35 నిమిషాల సమయంలో దీపిక కుటుంబంపై దాడికి తెగబడ్డాడు. ఇంటి బయట నిద్రలో ఉన్న బానోతు శ్రీను, సుగుణలను కత్తితో దాడి చేసి హతమార్చాడు. దీపిక, ఆమె సోదరుడిపై సైతం దాడి చేయగా వారు స్వల్పగాయాలతో తప్పించుకున్నారు. ప్రస్తుతం వారికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇక ఈ ఘటనపై బీఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి స్పందించారు. ఆయన గురువారం ఘటనాస్థలానికి వెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని రాస్తారోకో నిర్వహించారు.
అనంతరం మీడియాతో మాట్లాడుతూ....చింతల తండలో ప్రేమోన్మాది జంట హత్యలు చేయడం బాధాకరం అని అభిప్రాయపడ్డారు. తండాలో ఇలా జరగడం ఈ రాష్ట్రంలో ఇదే మొదటిసారి అని అన్నారు. రాష్ట్రంలో అమ్మాయిలకు భద్రత లేదని అన్నారు. హోంశాఖ రేవంత్ వద్దనే ఉందని..ఇంత దారుణమైన ఘటన జరిగినా ప్రభుత్వం నుండి ఒక్కరు కూడా రాలేదని అన్నారు. లా అండ్ ఆర్డర్ రాష్ట్రంలో పూర్తిగా విఫలం అయిందని మండి పడ్డారు. స్థానిక ఎమ్మెల్యే కనీసం ముఖం కూడా చూపించడం లేదని అన్నారు. కొత్త డీజీపీ జితేందర్ రెడ్డి నింధితుడికి తీవ్రమైన శిక్షపడేలా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులు దీపిక ఆమె తమ్ముడికి ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు.



'కీచక' ప్రధానోపాధ్యాయుడు!

విద్యార్థినులపై లైంగిక వేధింపులు

తెలంగాణం, కామారెడ్డి(జూలై 11): కామారెడ్డిలో 'కీచక' గురువు వికృత చేష్టలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. బాన్సువాడ మండలం దేశాయ్‌పేట ప్రభుత్వ పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయుడు నరేందర్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు విద్యార్థినులు. తొలుత ఓ విద్యార్థిని భయంతో ఆ విషయం తోటి విద్యార్థులకు తెలుపడంతో అసలు విషయం బయటపడింది. మిగిలిన విద్యార్థినులు కూడా గొంతు విప్పారు. దీంతో విద్యార్థుల తల్లి దండ్రులు గ్రామస్థులతో కలసి పాఠశాలకు వెళ్లి నిలదీశారు. ఈ నేపథ్యంలోనే విషయం బాలల సంక్షేమ కమిటీ సభ్యుల వద్దకు చేరడంతో విద్యార్థినిపై హెచ్‌ఎం లైంగిక వేధింపులకు పాల్పడినట్లు తేలింది. దీంతో హెచ్‌ఎం నరేందర్‌తో పాటు ఈ విషయం బయటకు రాకుండా ప్రయత్నం చేశారన్న ఆరోపణలతో మరో 9 మందిపై కూడా పోక్సో కేసు నమోదు చేశారు.



మాకు టీచర్లు కావాలి.. రోడ్డెక్కిన విద్యార్థులు

తెలంగాణం, భద్రాద్రి కొత్తగూడెం (జూలై 11):
మాకు టీచర్లు కావాలంటూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రోడ్డెక్కారు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం గుమ్మడవల్లిలో చోటు చేసుకుంది. గుమ్మడవల్లి హైస్కూలులో 150 మంది విద్యార్థులు ఉండగా వారికి భోదించేందుకు ఇద్దరే టీచర్లు ఉన్నారు. దీంతో చదువులు సవ్యంగా సాగడం లేదని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాఠశాలకు తాళాలు వేసి రోడ్డుపై ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే తమ స్కూలుకు టీచర్లను పంపించాలని కోరారు.



అదానీకిస్తే ఊరుకోం!

ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ పరం చేయొద్దు!
విద్యుత్ ఉద్యోగుల జేఏసీ హెచ్చరిక


తెలంగాణం, హైదరాబాద్(జూలై 11): ఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయం ముందు విద్యుత్ ఉద్యోగుల ధర్నాకు దిగారు. 4 కోట్ల ప్రజల ఆస్తిని అదానీకి, అంబానీకి ఇస్తామంటే చూస్తూ ఊరుకోమన్నారు. ముఖ్యమంత్రికి, ఆదాని కంపెనీకి జరిగిన ఒప్పందం ఏంటని ప్రశ్నించారు. దావోస్‌లో, ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రి, అదాని కంపెనీ ప్రతినిధుల మధ్య భేటి రహస్యం ఒప్పందాలు బయట పెట్టాలన్నారు. ప్రజల ఆస్తిని ఎస్పీడీసీఎల్, ఎన్‌పీడీసీఎల్, ట్రాన్స్ కో, జెన్కో సంస్థలను ప్రైవేట్ పరం చేయడం దారుణమన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ చేస్తే పోరాటాలకు మేము సిద్ధమని హెచ్చరించారు. రాజకీయాలు ఉంటే వాటిన పక్కన పెట్టాలని, కానీ విద్యుత్ సంస్థలను ప్రైవేట్ చేయడం ఏంటని విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నేతలు నిలదీశారు.



బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘన సన్మానం

తెలంగాణం, మునగాల (జూలై 11): మునగాల మండల పరిధిలోని కలుకోవ గ్రామంలో ప్రాథమిక పాఠశాల, నందు గత 14 సంవత్సరాలుగా పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను గ్రామ మాజీ సర్పంచ్ కొంపెల్లి సుజాత వీరబాబుగౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు గన్న భవాని నరసింహారావు, ఆధ్వర్యంలో గ్రామప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామమాజీ సర్పంచ్ కొంపెల్లి సుజాత వీరబాబు గౌడ్, మాట్లాడుతూ, పాఠశాలలో గత 10 సంవత్సరాల పైగా పనిచేసిన ఉపాధ్యాయులు వై. విక్రమ్ రెడ్డి, వై.సుభాష్ చంద్ర బోస్, ఎస్ రాములు, పాఠశాలఅభివృద్ధికి ఎంతో కృషిచేసి, పిల్లలసంఖ్యను పెంచారని తెలిపారు. విద్యార్థులకు మోడల్ స్కూల్లో సీట్లువచ్చేటట్టుగా వారికి సరైనటువంటి విద్యను అందించి అత్యధిక సీట్లు సాధించిన పాఠశాలగా కలకోవ గ్రామానికి గుర్తింపు తెచ్చారని, వారిసేవలను మరువలేమని కొనియాడారు. ఈ సందర్భంగా బదిలీ అయిన వారి స్థానంలో వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దొంతగాని సుధాకర్, హై స్కూల్ చైర్మన్ చిర్రా వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీప్రధాన కార్యదర్శి పనస విజయ్, మండల కాంగ్రెస్ పార్టీనాయకులు మండవ చంద్రయ్య, మాజీ వార్డ్ మెంబర్ మునగలేటి వీరబాబు, బచ్చు శ్రీను, కో ఆప్షన్ సభ్యులు పనస వీరయ్య, దొంతగాని రవిబాబు, అమరగాని వీరభద్రం, దొంగరిమోహన్ రావు, పనస పెద్ద శ్రీను, పనస శ్రీను,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎడవల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు సీతానాగలక్ష్మి,రాజేశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్ దొడ్డారపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వాళ్లు వీరప్పన్ వారసులు



వైసీపీ ప్రభుత్వంపై బండి సంజయ్

తెలంగాణం, తిరుపతి (జూలై 11): ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంపై కేంద్ర సహాయ హోంమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాక్యలు చేశారు. స్వామివారి ఆస్తిని కుల్లగొట్టే ప్రయత్నం చేశారని అన్నారు. గురువారం బండి సంజయ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వాన్ని ఉద్దేశించి వాళ్లంతా వీరప్పన్ వారసులు అని అన్నారు. ఎర్రచందనంతో దొంగదందా చేస్తూ జాతీయ సంపదను కొల్లగొట్టారని అన్నారు. ఐదు సంవత్సరాలు వాళ్లు ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్టుగా ఉందని, కానీ ఇప్పుడు ఏమైందని అన్నారు. స్వామి వారి ఆగ్రహానికి గురయ్యారని చెప్పారు. వాళ్లు రాజకీయాలను శాసించే స్థాయికి వచ్చారని ఆరోపించారు. ప్రభుత్వాలకే డబ్బులు ఇచ్చే స్థాయికి ఎదిగారని తెలిపారు. ఎర్ర చందనంతో ఎవరు వ్యాపారం చేశారో..స్వామి వారి సంపద, జాతీయ సంపదను ఎవరు దోచుకున్నారో వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ విషయాన్ని అమిత్ షా దృష్టికి తీసుకువెళతానని అన్నారు.



బండి సంజయ్ కి సీఎం రేవంత్ సర్ప్రైజ్

తెలంగాణం, హైదరాబాద్ (జూలై 11): బీజేపీ నేత, కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ పుట్టిన రోజు సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గురువారం సర్ప్రైజ్ ఇచ్చారు. బండి సంజయ్ నివాసానికి పూల బొకే, బర్త్ డే గ్రీటింగ్స్ పంపించారు. బర్త్ డే గ్రీటింగ్స్ లో...'మీకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు. ప్రజాసేవలో నిమగ్నమై రాష్ట్రాభివృద్ధికి, ప్రజాపాలనలో భాగస్వామ్యం కావడానికి మీకు భగవంతుడు సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాను'. అంటూ పేర్కొన్నారు. కాగా సీఎం రేవంత్ రెడ్డి బీజేపీ నేతకు పుట్టిన రోజు గ్రీటింగ్స్ పంపడం ఆసక్తికరంగా మారింది. రేవంత్ అధికారంలోకి వచ్చిన తరవాత చాలా మంది కాంగ్రెస్ నాయకులు పుట్టినరోజులు జరిగాయి. కానీ వాళ్ల ఇంటికి బొకేలు పంపినట్టు ఎప్పుడూ వార్తలు రాలేదు. దీంతో సీఎం బండి సంజయ్ కి బర్త్ డే గ్రీటింగ్స్ పంపడం ఇరు పార్టీలలో చర్చనీయాంశం అయింది.

ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని ప్రశ్నిస్తూ పోస్టు

గిరిజన యువకుడిని చితకబాదిన పోలీసులు

తెలంగాణం, పాలకుర్తి (జూలై 11): జనగాం జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేను ప్రశ్నించిన యువకుడిని పోలీసులు చితకబాదినట్టు తెలుస్తోంది. తొర్రూర్ గ్రామానికి చెందిన సురేష్ కుమార్ అనే గిరిజన యువకుడు ఇటీవల పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని ప్రశ్నిస్తూ పోస్టు పెట్టినట్టు సమాచారం. దీంతో తొర్రూర్ పోలీసులు స్టేషన్ కు తరలించి తన కొడుకుని దారుణంగా కొట్టారని యువకుడి తల్లి ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఎమ్మెల్యే యశ్వసిని రెడ్డిని ప్రశ్నిస్తే ఇంత దారుణంగా కొడతారా.. నా కొడుకుకి ఏమైనా కూడా తొర్రూర్ ఎస్ఐదే బాధ్యత అంటూ యువకుడి తల్లి కన్నీళ్లు పెట్టుకుంది. ఎమ్మెల్యే పీఏతో సహా కాంగ్రెస్ నాయకులకు పోలీస్ స్టేషన్లో రాచమర్యాదలిస్తూ.. వాళ్లు నవ్వుతుంటే తన కొడుకుని కొట్టారని తెలిపింది. తొర్రూర్ ఎస్సైని



వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసింది. అవమానం తట్టుకోలేక తన కొడుకు ఆత్మహత్య చేసుకుంటే ఎవరిది బాధ్యత అని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.

న్యాయవాదిపై ఏఎస్సై దాడి

ఒకరోజు కోర్టు బంద్!

తెలంగాణం, సిద్దిపేట (జూలై 11): తెలంగాణలో పోలీసుల దాడులు పెరుగుతున్నాయి. రోజుకో చోట పోలీసులు దాడి చేసిన ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. గురువారం సిద్దిపేటలో ఏకంగా న్యాయవాదిపైనే దాడి చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఏఎస్సై ఉమారెడ్డి రవికుమార్ అనే న్యాయవాదిపై దాడి చేశారు. రాకేష్ అనే వ్యక్తికి హైకోర్టు యాంటిసిపేటరీ బెయిల్ మంజూరు చేసింది. ఆ బెయిల్ పేపర్లు తీసుకోకుండా రాకేష్ను ఏఎస్సై ఉమారెడ్డి బలవంతంగా మెడికల్ చెకప్ కోసం సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువెళ్లినట్టు సమాచారం. దీనిపై న్యాయవాది రవి కుమార్ ప్రశ్నించగా ఏఎస్సై దాడి చేశాడని బాధితుడు ఆరోపించాడు. దీనికి సంబంధించిన వీడియో కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇక న్యాయ



వాదిపై జరిగిన దాడికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఒకరోజు కోర్టుకు దూరంగా ఉండాలని న్యాయవాదుల సంఘం పిలుపునిచ్చింది.

చికెన్ వ్యర్థాలతో ప్రమాదకర ఆట.!

చేపలకు ఆహారంగా వినియోగం
భారీగా కొంటున్న వ్యాపారులు
వేలం కోసం రాజకీయ పలుకుబడి
చూసీచూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు

తెలంగాణం, మంచిర్యాల (జూలై 11): కొందరు డబ్బులకు ఆశపడి జనం ఆరోగ్యంతో ప్రమాదకరమైన ఆట ఆడుతున్నారు. వారు చేస్తున్న పనులతో పబ్లిక్ హెల్త్‌పై తీవ్ర ప్రభావం పడనుంది. మంచిర్యాల జిల్లా కేంద్రంలో నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని చికెన్ దుకాణాల దగ్గర జరుగుతున్న తతంగమే దీనికి కారణం. వ్యర్థాల సేకరణ పేరుతో జరుగుతున్న దందా.. తీవ్ర పరిణామాలకు దారితీస్తోంది. ఈ చికెన్ వ్యర్థాల దందాకు స్థానిక మున్సిపల్ అధికారులతో తమ చేతివాటంతో సహకరిస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. చూసీచూడనట్టు వదిలేస్తున్న అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది.

ఎందుకు ఇంత డిమాండ్..?
ప్రతి ఒక్కరూ పోషక విలువలున్న ఆహారానికి పెద్దపీట వేస్తున్నారు. అందునా మాంసాహార ప్రియులైతే చికెన్, మటన్‌తోపాటు చేపలపై మక్కువ చూపుతున్నారు. ఇలాంటి చేపల పెంపకానికీ కోళ్ల వ్యర్థాలను ఉపయోగిస్తూ.. ఇటు జనం ఆరోగ్యం.. అటు పర్యావరణానికీ ముప్పు వాటిల్లే ప్రమాదాన్ని తీసుకొచ్చారు. చెరువుల వద్ద కోళ్ల వ్యర్థాలను నిల్వ ఉంచడం వల్ల వైరస్ విస్తరించి పరిసరాల్లో ఉన్నవారు పలు వ్యాధుల బారినపడే అవకాశాలు ఉన్నాయి. అలాగే భూగర్భ జలాలు కలుషితమై పర్యావరణానికి నష్టం కలుగజేస్తున్నారు. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం 2016లో కోళ్ల వ్యర్థాలను చెరువుల్లోని చేపలకు ఆహారంగా వేయడాన్ని నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కానీ రెండేళ్లుగా కోళ్ల వ్యర్థాల వ్యాపారం బాగా పుంజుకుంది. కొన్నిచోట్ల మూడు, నాలుగు రోజులపాటు నిల్వ ఉంచిన కోళ్ల వ్యర్థాలను తరలించే క్రమంలో వాయు కాలుష్యం వెదజల్లుతోంది. వ్యర్థాలను తీసుకెళ్లే వాహనాలు వెళ్లిన మార్గాల్లో కనీసం 1020 నిమిషాలవరకు భరించలేని దుర్గంధం వెదజల్లుతుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.



చేపలకు ఆహారంగా వ్యర్థాలు!
కోళ్ల వ్యర్థాలను తినడం వల్ల చేపలు త్వరగా బరువు పెరగడంతోపాటు మేత ఖర్చు కూడా తగ్గుతుంది. సాధారణంగా చేపలకు ఆహారంగా తవుడు, సోయాబీన్ వంటి వాటితో ఉత్పత్తి చేసిన మేతను వాడతారు. ఈ మేత మార్కెట్‌లో కిలో రూ.30 వరకు ఉంటుంది. కిలో చేపను పెంచడానికి సుమారు రూ.50కిపైగా ఖర్చవుతుంది. కానీ ఆరోగ్యవంతమైన చేపలు ఈ ఆహారంతో అందుబాటులోకి వస్తాయి. అదే కోళ్ల వ్యర్థాలతో కిలో చేపను పెంచేందుకు రూ.30లోపే ఖర్చవుతుండటం, త్వరగా చేపలు బరువు పెరుగతుండటంతో వీటిపైనే కొందరు పెంపకందారులు దృష్టిసారిస్తున్నారు. అయితే ఈ చేపలను తినేవారు అనేక వ్యాధుల బారినపడతారనే విషయాన్ని వారు గ్రహించలేక పోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి చికెన్ వ్యర్థాలను సెకరించే వ్యక్తిపై తగు చర్యలు తీసుకోవాలి.



వ్యర్థాలనే వ్యాపారంగా మార్చేశారు!
చికెన్ దుకాణదారులు మొదట్లో కోళ్ల వ్యర్థాలను వృథాగానే పడేసేవారు. దీనిపై కొందరి స్వార్థపరుల కన్ను పడింది. అంతే ఇంకేముందు ఈ వ్యర్థాలతోనే వ్యాపారం మొదలు పెట్టారు. ఎక్కువగా వ్యర్థాలు వచ్చే చికెన్ దుకాణాల వద్ద ప్రత్యేకంగా ప్లాస్టిక్ డ్రమ్ములను సైతం ఏర్పాటు చేశారు. అయితే కొందరు చికెన్ దుకాణదారులు వ్యర్థాలను ఈ డ్రమ్ముల్లో వేయకపోవడంతో కిలోకు రూ.58 వరకు లేదా డ్రమ్ముకి ఓ రేటు ఇస్తామని చెప్పారు. అంతే వ్యాపారులు సైతం వ్యర్థాలను భద్రపరిచి మరీ సంబంధిత వ్యక్తులకు అప్పగిస్తున్నారు. ఇలా కొనుగోలు చేసిన వ్యర్థాలను వాహనాల్లో తరలించి చెరువులో చేపలకు మేతగా వేస్తున్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలలో ఉన్న చికెన్ దుకాణాల నుంచి కూడా కోళ్ల వ్యర్థాలను సేకరిస్తున్నారు. సాధారణ రోజుల్లో సుమారు 5 టన్నుల వరకు కోళ్ల వ్యర్థాలను కొందరు చెరువులకు తరలిస్తున్నారు. ఆదివారం చికెన్ వినియోగం ఎక్కువగా ఉండటంతో ఆ రోజుతోపాటు మరుసటి రోజుకి సుమారు 10 టన్నులకుపైగా కోళ్ల వ్యర్థాలను సేకరించి చెరువులకు, ఇతరత్రా వ్యాపారా లావాదేవీలకు తరలిస్తున్నారు. సగటున రోజుకు 2 నుండి 5టన్నుల కోళ్ల వ్యర్థాలు తరలిపోతున్నాయంటే ఈ వ్యాపారం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక పెళ్లిళ్ల సీజన్ ఇతర కార్యక్రమాలు ఉన్నవేల ఎక్కువగా వ్యర్థాలు వస్తుంటాయి.

ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేయాలి

తెలంగాణం, హుజూర్‌నగర్(జూలై 11) : రెండులక్షల రుణమాఫీ ఏకకాలంలో మాఫీచేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు. గురువారం హుజూర్ నగర్ లో నిర్వహించిన సీపీఎం కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం రైతు భరోసా కింద ఖరీఫ్ సీజన్లో మొదటి విడత 7500 రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 7 నెలలవుతున్న విధివిధానాల పేరిట రైతుల ఖాతాలో జమ చేయాల్సిన రైతు భరోసా డబ్బులను జాప్యం చేయడం అన్యాయమని ఆయన అన్నారు. రైతు భరోసా విధివిధానాలను నిర్ణయించి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, మేళ్లచెరువు మండల కార్యదర్శి వట్టపు సైదులు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం, శ్రీను,పాశం వెంకట్, నారాయణ పాల్గొన్నారు.



విధులు బహిష్కరించిన న్యాయవాదులు

తెలంగాణం, రాజన్న సిరిసిల్ల (జూలై 11) : పోలీసుల దాడిని నిరసిస్తూ కోర్టు విధులు బహిష్కరించిన వేములవాడ న్యాయవాదులు. సిద్దిపేట జిల్లాకు చెందిన రవికుమార్ అనే న్యాయవాదిపై పోలీసుల దాడిని నిరసిస్తూ వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి ప్రధాన ద్వారం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

ఆలిండియా స్టూడెంట్స్ బ్లాక్ సీఎంకి లేఖ


తెలంగాణం, కరీంనగర్ (జూలై 11): పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఏడువేల ఒక వంద కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని ఆలిండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ కొలుగూరి సూర్య కిరణ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డికి లేఖలు రాశారు. ఈ సందర్భంగా సూర్యకిరణ్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక లక్షల మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. ప్రైవేట్ జూనియర్ కాలేజీలు సైతం మూసివేసే పరిస్థితి ఉందని తక్షణమే సీఎం స్పందించి పెండింగ్ మొత్తం బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వ పాఠశాలలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులను సకాలంలో చెల్లించాలని అన్నరు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైతం మధ్యాహ్న భోజనం అమలు చేసి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజు దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ నాయకులు కుక్కముడి రాజేష్, నీరటి గౌతమ్, శివకుమార్, రమేష్, అనిల్, సందీప్, నవీన్, అంజి, ప్రశాంత్, వినయ్, రోహిత్, సాయికుమార్, అవినాష్, అజయ్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.



ప్రధానోపాధ్యాయురాలికి ఘనంగా వీడ్కోలు

నూతన ప్రధానోపాధ్యారాలికి ఘనస్వాగతం

తెలంగాణం, వికారాబాద్ (జూలై 11) : వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో బదిలీ వీడ్కోలు, స్వాగత సన్మాన కార్యక్రమం గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు యాస్మిన్ సుల్తానా, బషీరా, గత 6 సంవత్సరాల నుండి దౌల్తాబాద్ గ్రామంలో బోధించారు. స్కూల్ విద్యార్థులు, గ్రామస్తులు ఆమె బదిలి పై వెళుతునందుకు చాలా బాధపడ్డారు. అనంతరం ఆమెకు సన్మానించడం జరిగింది. అదేవిధంగా నూతనంగా ప్రధానోపాధ్యారాలు ఫర్హీన్ బేగం, ఉపాధ్యాయులు సాజిద్‌కి స్వాగతం తెలుపుతూ వారిని కూడా సన్మానించారు. ఈ సందర్భంగా పలుకులు మాట్లాడుతూ ప్రధానోపాధ్యారాలు యాస్మిన్ సుల్తానా చాలా కాలంగా మా గ్రామంలో విద్యార్థులతో గ్రామస్తులతో అందరితో చాలా చక్కగా ఉంటూ విద్యార్థుల పేరెంట్స్ తో నచ్చజెప్పి పిల్లల్ని స్కూల్ కి తెప్పించే ప్రయత్నం చాలా చేశారు. అదే విధంగా ఇప్పుడు నూతనంగా వచ్చినటువంటి ప్రధానోపాధ్యాయులు ఫర్హీన్ బేగం, ఉపాధ్యాయులు సాజిద్ కూడా అదే విధంగా పిల్లలని చక్కగా చదువుతో పాటు క్రమశిక్షణ మరియు ఆటపాటలతో నడిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బషీరా, సాజిద్, సిఆర్పి పట్నం నారాయణ, స్వీపర్ సయ్యద్ అలీ, సయ్యద్ రఫీ, అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.



చోరీలకు పాల్పడుతున్న మహిళ అరెస్ట్

తెలంగాణం, ఖమ్మం (జూలై 11) : ఖమ్మం జిల్లా సత్తుపల్లి బస్టాండ్ ప్రాంగణంలో ఈ నెల 8వ తారీఖున బస్సు ఎక్కేందుకు నిలబడి ఉన్న ఓ మహిళా ప్రయాణికురాలి వద్ద ఉన్న బంగారాన్ని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు రెండు రోజుల వ్యవధిలో బంగారం చోరీ చేసిన నిందితురాలని అదుపులోకి తీసుకున్నారు. చోరీ చేసిన బంగారాన్ని విక్రయించేందుకు వస్తున్న క్రమంలో వాహన తనిఖీలు చేస్తుండగా నిందితురాలు పట్టుబడిందని నూజివీడు పెద్ద చెరువు గట్టుకు చెందిన దేవరకొండ దుర్గ అనే మహిళ బస్టాండ్ ప్రాంగణంలో ఒంటరిగా ఉన్న మహిళను టార్గెట్ చేసి దొంగతనానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. నిందితురాలి వద్ద నుండి ఒక చంద్రహారం, 4 గాజులు, రెండు చైన్లు, మూడు ఉంగరాలను స్వాధీనం చేసుకొని నిందితురాలిని రిమాండ్‌కి తరలించినట్లు తెలిపారు.

బాలికల పాఠశాల ఆకస్మిక తనిఖీ

చేసిన ఎస్ ఐ జి రాజశేఖర్





తెలంగాణం, రామకృష్ణాపూర్ (జూలై 11) : మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో అరకొర వసతులతో నెట్టుకొస్తున్నారు. వివరాల్లోకి వెళితే పాఠశాల ఆవరణంలోని సీసీ కెమెరాలకు సంబంధించిన మానిటర్ లేకపోవడం, బయటి సీసీ కెమెరా సరిగా పనిచేయకపోవడం ప్రిన్సిపాల్ మేడంకి మాత్రమే మొబైల్ ఫోన్లో చూడడానికి వీలుగా యాక్సెస్ ఉండడం దాంతో 24/7 ఏమి జరుగుతుందో మానిటర్ చేయలేకపోతున్నారు. వర్షాకాలంలో తరగతి గదులలో పైకప్పు సరిగా లేక వర్షం కురిసినప్పుడల్లా పిల్లలకు తీవ్ర ఇబ్బందికరంగా ఉంటుంది. ప్రతి సంవత్సరం నామమాత్రపు పరదాలు కట్టి చేతులు దులిపేసుకుంటున్నారు. రేకులు పగిలి పెంకులు ఊడిపోయినా పైకప్పులు రిపేర్ చేయరు. పాఠశాల చుట్టూ కాంపౌండ్ వాల్ సరిగా లేదు, వర్షాకాలం రాత్రి వేళలో ఎటువైపు నుండి పాములు తేళ్లు వస్తాయో అని బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అర చేతిలో పట్టుకొని విద్యార్థినిలు భయపడుతున్నారు. అధికారులు, రాజకీయ నాయకులు అడపాదడపా అప్పుడప్పుడు వచ్చి విస్తృత తనిఖీలు నిర్వహించి అమలు కాని హామీలు ఇచ్చి చేతులు దులిపేసుకుంటున్నారు. గురుకుల పాఠశాలకు సంబంధించి పక్కా భవనం ఎన్ని సంవత్సరాలకు సిద్ధమవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.

ఆకస్మికంగా తనిఖీ చేసిన పట్టణ ఎస్ఐ

గురుకుల పాఠశాలను ఆకస్మికంగా గురువారం రామకృష్ణాపూర్ పట్టణ ఎస్సై జి రాజశేఖర్ తనిఖీ చేసారు. పాఠశాల సిబ్బందితో సీసీ కెమెరాల పర్యవేక్షణ గురించి అడిగి తెలుసుకున్నారు. పని చేయని సీసీ కెమెరాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయవలసిందిగా వారికి సూచించారు. గురుకుల పాఠశాల సిబ్బందితో అన్నతరగతి గదులు, డైనింగ్ హాల్, వాష్ ఏరియాలను తనిఖీ చేశారు.

పిల్లల కోసం ఎంతమంది స్కావెంజర్ సిబ్బందిని నియమించారు. రాత్రివేళ సమయంలో ఎంతమంది సిబ్బంది ఉంటున్నారు అని వివరాల అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో విద్యార్థినిలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అత్యవసర పరిస్థితులలో రాత్రివేళ సమయంలో పిల్లలకు అస్వస్థ కలిగి అనారోగ్యంతో బాధపడుతున్న మీకోసం మా పోలీస్ వాహనం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని మాకు ఫోన్ ద్వారా తెలియపరచాలి అంటూ పాఠశాలలోని నోటీస్ బోర్డు పైన ఎస్సై ఆర్ కె పి ఫోన్ నెంబర్ అని స్వయంగా ఎస్ఐ రాజశేఖర్ రాసి పోలీసులం మేమున్నాము అంటూ వారికి ధైర్యాన్నిచ్చారు.

డీఎస్సీ పరీక్షను వాయిదా వేయాలి

తెలంగాణం, సిద్దిపేట (జూలై 11) : రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 18న, నిర్వహించనున్న డీఎస్సీ పరీక్షను మూడు నెలల పాటు వాయిదా వేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డీ ఎస్సీ అభ్యర్థి రాజు మాట్లాడుతూ టెట్ పరీక్షను నిర్వహించి నెల రోజులు కాక ముందే డీఎస్సీ పరీక్షను నిర్వహించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సిలబస్ ఎక్కువగా ఉండటం వల్ల డీఎస్సీ పరీక్షకు సిద్ధం కావాడానికి కనీసం 90 రోజుల సమయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2లక్షల మంది అభ్యర్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ పరీక్షను వాయిదా వేయాలని కోరారు. ఇటీవల వరుసగా గ్రూప్ 1 ప్రిలిమ్స్ డీఏఓ, హాస్టల్ వేల్పర్ ఆఫీసర్ తదితర పరీక్షలకు హాజరై తీవ్ర మానసిక ఒత్తిడికి గురికాల్సి వస్తుందని రాజు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం డీఎస్సీ పరీక్షను వాయిదా వేయాలని, లేదని మొండి వైఖరితో వ్యవహరిస్తే జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

తెలంగాణం, కరీంనగర్ (జూలై 11): కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవ వేడుకలు జమ్మికుంట పట్టణం అధ్యక్షులు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట గాంధీ చౌక్ లో కేక్ కటింగ్ చేసి కొత్తపెల్లిలోని స్పందన అనాధ ఆశ్రమంలో, ఆభాది జమ్మికుంట జడ్‌పీహెచ్‌ఎస్‌లో పండ్ల పంపిణీ చేసారు. అనంతరం బీజేపీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మలేష్ జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ సామాన్య కార్యకర్తగా నుండి కోఆపరేటర్ డైరెక్టర్ గా కరీంనగర్ కార్పొరేటర్ గా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గా కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా కేంద్రం హోంశాఖ సహాయ మంత్రిగా అంచలంచెలుగా ఎదిగారని అన్నారు. ఆయనకు మహాశక్తి అమ్మవారి దీవెనలు ఎల్లవేళల ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, కోరే రవీందర్, పల్లపు రవి, ఠాగూర్ రాజేష్, మోతే స్వామి, అప్పం మధు యాదవ్, ఎదుల పురం అశోక్ ,ఇటికల స్వరూప, తూడి రవిచంద్ర రెడ్డి, అశోక్, రావుల శ్రీనివాస్, ఠాగూర్ రాకేష్, మోడెం రాజు, గిరవేణి విజేందర్, కొండ్లె నాగేష్, రామస్వామి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





ఘనంగా ఎమ్మెల్యే పల్లా జన్మదిన వేడుకలు

తెలంగాణం, చేర్యాల (జూలై 11): సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణంలో జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. చేర్యాల పట్టణంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన గదరాజు చందు, ఇతర యువకులను ఎమ్మెల్యే అభినందించారు. చాల మంది యువకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు, తరువాత నాయకులు, కార్యకర్తలు శాలువాతో సత్కరించి ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నా జన్మదిన వేడుకలను ఇంత ఆడంబరంగా చేసిన నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే జనగామ నియోజకవర్గ ప్రజలకు తన హాస్పిటల్ అయిన నీలిమ హాస్పిటల్ లో ప్రతీ ఒక్కరికీ ఉచితంగా వైద్యం అందిస్తున్నామని, ఇకముందు కూడా అందజేస్తామని అన్నారు. కార్యక్రమంలో వుల్లంపల్లి కరుణాకర్, సుంకరి మల్లేష్, ఆనంతుల మల్లేశం, తాండ్ర నవీన్, కోతి దాసు,దినేష్,కిరణ్ మరియు యాదగిరి పాల్గొన్నారు.

మైనార్టీల స్మశాన వాటిక అభివృద్ధి

చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్

తెలంగాణం, రాజేంద్రనగర్ (జులై 11): నార్సింగి మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో శరవేగంగా ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని నార్సింగి మున్సిపాలిటీ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ తెలిపారు. గురువారం నార్సింగి మున్సిపాలిటీ మంచిరేవులలో చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, కమీషనర్ ప్రవీణ్ రెడ్డి,స్థానిక కౌన్సిలర్ లంకల పద్మ వీర రెడ్డితో కలిసి 30 లక్షల వ్యయంతో మైనార్టీల స్మశాన వాటిక పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గండిపేట మండల్ మాజీ వైస్ఎంపీపీ లంకల పాపి రెడ్డి,సింగల్ విండో మాజీ చైర్మన్ నెలిపల్లి బూచి రెడ్డి,మాజీ వార్డు సభ్యులు దొబ్బ లక్ష్మణ్, ఇంజనీర్ విభాగం అధికారి శేఖర్, దొబ్బ యాదయ్య, దొబ్బ భాస్కర్, ఎండీ.ఆఫ్జాల్, అక్బర్, అజాం, గౌస్, రవి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మా నీళ్లు మాకే కావాలి

సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్

తెలంగాణం, చర్ల (జూలై 11): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం కుమ్మరిగూడెం దగ్గర మొదలైన సీతారామ ప్రాజెక్టు నీళ్లు మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏ ఒక్క మండలానికి ఇవ్వకుండా పక్క జిల్లాకు తరలించడంలో ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రుల పనితీరు అర్థమవుతుందని సీపీఐ ఎంఎల్ న్యూడేమోక్రసీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ నాయకురాలు బొర్ర సమ్మక్క, ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు ఇర్ప సమ్మక్క అన్నరు. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీలు గురువారం చర్ల కలివేరు గ్రామంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఆంధ్ర పాలకుల మొత్తం గోదావరి నీళ్లు తరలిస్తుంటే నీళ్లు నిధులు నియామకాల పేరుతో జరిగిన తెలంగాణ ఉద్యమంతో సాధించుకున్న ఈ తెలంగాణ ప్రభుత్వం కూడా సీతారామ ప్రాజెక్టులో అన్యాయం చేస్తోందని అన్నారు. కొట్లాడి సాధించుకున్న సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ఒక్క ఎకరాకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఇవ్వకుండా పక్క జిల్లాకు తరలించడంలో అంతర్యమేమిటో చెప్పాలని వారు అన్నారు. ఈ జిల్లాలో జిల్లాలో పాత డిజైన్లు మార్చి కొత్త డిజైన్ తీసుకువచ్చి భద్రాద్రి కొత్తగూడెంకి తీవ్ర అన్యాయం చేస్తున్నారని వారన్నారు. తక్షణమే గోదావరి నీళ్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్త పాటు ఏజెన్సీ ప్రాంతాలకు అందించాలని ఏజెన్సీలో ఉన్న భూములను సస్యశ్యామలం చేయాలని, ఇక్కడున్నటువంటి ప్రజల్ని రైతుల్ని ఆదుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని వారు అన్నారు. అలాగే టేకులపల్లిలో రోళ్ళపాడు రిజర్వాయర్ కడితే ఈ జిల్లా తో పాటు పక్క జిల్లాలకు కూడా ఉపయోగం ఉంటుంది కాబట్టి రోళ్ళపాడు రిజర్వాయర్ని నిర్మించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరి భవాని, రవణ, జాన్సీ, సీతక్క, రాజమ్మ, శ్రీదేవి, ఆదిలక్ష్మి, సత్తమ్మ, మంగక్క, గంగమ్మ, తులసి, ముత్యాలక్క తదితరులు పాల్గొన్నారు.



సమస్యలను కలెక్టర్‌తో చర్చించిన ఎమ్మెల్యే

తెలంగాణం, కామారెడ్డి (జూన్ 11): కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే మదన్మోహన్ కామారెడ్డి కలెక్టర్ తో నియోజకవర్గ సమస్యల గురించి చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 6 నెలల నుండి పెండింగ్‌లో ఉన్నందున జీపీ ఎంపీడబ్ల్యూ (మల్టీ పర్పస్ వర్కర్స్) జీతాలను డీఎంఎఫ్టీ ఫండ్ నుండి ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ చెల్లింపుల కోసం ప్రత్యామ్నాయ ఏర్పాటును సిద్ధం చేసి, ఈ బదిలీల సమయంలో పాఠశాలలో ఉపాధ్యాయుల ఖాళీలు ఏర్పడితే విద్యా వాలంటీర్లను నియమించాలని కోరారు. కాంప్లెక్స్ పాఠశాలల్లో క్లరికల్ సిబ్బంది కొరత కారణంగా విద్యా శాఖలో వివిధ విభాగాల్లో మిగులు ఉన్న వీఆర్ఏ/వీఆర్వోల డిప్యుటేషన్ (సర్దుబాటు) చెయ్యాలని తెలిపారు. నియోజకవర్గంలోని రేషన్ డీలర్ల ఖాళీలను భర్తీ చేయండి అన్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించడానికి నియోజకవర్గంలోని 8 మండలాల తహశీల్దార్ కార్యాలయాలకు తగినంత సిబ్బందిని కేటాయించండి. పోడు భూముల సమస్యను పరిష్కరించండి. గ్రామ ప్రజల ఇంటి నిర్మాణం కోసం ఇసుక సేకరణ సంక్లిష్టంగా మారింది, సమస్యను పరిష్కరించాలి. తెల్ల జొన్నలు పూర్తి స్థాయిలో కొనుగోలు చేసి . సంబంధిత శాఖ వారు నిర్దిష్ట పరిమితి వరకు కొనుగోళ్లను నిలిపివేస్తున్నారు. మొదలగు అంశాలపై కలెక్టర్ తో ఎమ్మెల్యే చర్చించారు.



మహాత్మ జ్యోతిబా పాఠశాలలలో వైద్య శిబిరం

విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

మండల వైద్యాధికారిని డాక్టర్ జ్యోతి

తెలంగాణం, ఖానాపురం (జూలై 11): విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని మండల వైద్యాధికారిని డాక్టర్ జ్యోతి సూచించారు. గురువారం ఖానాపురం మండలంలోని ఐనపల్లి మహాత్మాగాంధీ జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో డాక్టర్ జ్యోతి విద్యార్థినిలను పరిశీలించి, విద్యార్థుల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థినీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారికి మందులు పంపిణీ చేశారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి స్థానిక వైద్యురాలు డాక్టర్ జ్యోతి వివరించారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, జలుబు, దగ్గు, కండ్లకలక, స్కిన్ ఎలర్జీ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రుచిత, సూపర్వైజర్ రామలింగయ్య హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, స్కూల్ హెల్త్ సూపర్ వైజర్స్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగుల పంపిణీ

తెలంగాణం, చర్ల (జూలై 11):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని సింగసముద్రం గ్రామంలో డేకేర్ సెంటర్ లోని 120 మంది పేద విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, పెన్నులు, గిఫ్ట్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వచ్చిన చర్ల మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కె. కృష్ణ పాల్గొని చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లి తండ్రులు తమ పిల్లలను చదివించేందుకు శ్రద్ధ వహించాలని కోరారు. విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని కోరారు. ఏజెన్సీలోని పేద విద్యార్థులకు ప్రతీ ఏటా నోటు పుస్తకాలు, దుస్తులు, బ్యాగులు, పెన్నులు పంపిణీ చేస్తున్న గ్రేస్ సర్వీస్ సొసైటీ సేవా కార్యక్రమాలను అభినందించారు. ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ కేర్ సెంటర్ ఇన్ ఛార్జ్ పూజారి లక్ష్మినారాయణ, సంస్థ ప్రతినిధులు మురళీ కృష్ణారెడ్డి, సతీష్, సీనియర్ జర్నలిస్టు దొడ్డా ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నాన్న మాకు వద్దు..!

తెలంగాణం, కరీంనగర్ (జులై 11) :



కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన సోమ సారయ్య సత్తమ్మ దంపతులకు ఇద్దరు సంతానం. 2010 సంవత్సరంలో భార్యాభర్తల మధ్య జరిగిన గొడవ ఫలితంగా భార్య సత్తమ్మను నెట్టివేయడంతో క్రింద పడి మృతి చెందింది. ఈ సమయంలో కుమార్తె పూజ వయసు ఐదు సంవత్సరాలు, కుమారుడు బన్నీ వయసు మూడు సంవత్సరాలు. కోర్టులో కుమార్తె పూజ చెప్పినా సాక్ష్యం మేరకు సోమ సారయ్యకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వచ్చింది. చిన్నారులను చూసుకునేందుకు అప్పటి సీఐ సుందరగిరి శ్రీనివాసరావు ప్రత్యేక చొరవ తీసుకొని జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి స్పందన అనాథ శరణాలయం నిర్వాహకులు, గోపగాని వీరస్వామికి వీరి బాధ్యతలు చూసుకోవాలని అప్పగించారు. అప్పటినుండి ఆలనా పాలనా చూసుకుంటూ పెంచి పెద్ద చేయగా ప్రస్తుతం పూజ డిగ్రీ చదువుతుండగా, బన్నీ ఇంటర్ చదువుతున్నాడు. సత్ ప్రవర్తన కలిగిన ఖైదీలను ఈనెల మూడున రాష్ట్రప్రభుత్వం విడుదల చేయగా అందులో సోమ సారయ్య కూడా ఉన్నాడు. చిన్నతనంలో స్పందన అనాథ శరణాలయంలో వదిలివేసిన తన పిల్లల వద్దకు వచ్చి ఇకనుండి వారి ఆలనా పాలనా చూసుకుంటానని వారిని నమ్మించి జమ్మికుంట శ్రీరాములపల్లి వెళ్లే గ్రామాల మధ్య ఓ ఇంటిని తీసుకొని అక్కడే రెండు రోజులపాటు ఉన్నారు. మూడవరోజు పిల్లలతో హైదరాబాదు నుండి ఫోను వచ్చింది అకౌంట్లో డబ్బులు తీసుకోవాలి అని నమ్మించి వెళ్లిపోయాడు. రెండు రోజుల అనంతరం పనికి ఫోన్ చేసి మీతో నాకు సంబంధం లేదు. మీరు నాకు పుట్టలేదు.. మీ సర్టిఫికెట్ లో కూడా నా పేరు ఉండకూడదని, హైదరాబాదులోనే మరొక వివాహం చేసుకొని పిల్లలను కని వారికి నా ఆస్తిని అప్పగించుతానని తెలియజేశాడు. దీంతో ఒకరోజు పాటు ఆ అద్దె ఇంట్లోనే బిక్కుబిక్కుమంటూ బాధపడుతూ చివరకు ఆశ్రమ నిర్వాహకుడు వీరస్వామి వద్దకు వెళ్లి జరిగిందంతా తెలియజేశారు. పెద్ద మనసుతో వారిని హక్కును చేర్చుకొని వారి పోషణ బాధ్యతలు తానే చూసుకుంటానని, నమ్మించి పిల్లలను మోసం చేసిన కసాయి తండ్రిని తిరిగి వచ్చిన పిల్లలు అంగీకరించనంటూ చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పూజ మాట్లాడుతూ 14 సంవత్సరాల తర్వాత మా దగ్గరికి వచ్చిన నాన్న మాటలు నమ్మి వెళ్లామని రెండు రోజుల తర్వాత తన కసాయి బుద్ధిని చూపెట్టి నాన్న అనే మాటకే కళంకం తెచ్చేలా ప్రవర్తించాడని రోదిస్తూ తెలిపింది. ఆశ్రమంలో పెరుగుతున్న ఇద్దరి అనాథల పట్ల ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



కేటీఆర్‌ని కలిసిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే

తెలంగాణం, కొడంగల్ (జూలై 11): కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని మర్యాదపురంగా కలిశారు. నరేందర్ రెడ్డితో వెళ్లిన నాయకులతో కొడంగల్ తాజా పరిణామాలను కేటీఆర్‌కి తెలియజేశారు. ఎలాంటి హోదా లేకుండా ప్రభుత్వ కార్యక్రమాల్లో రేవంత్ రెడ్డి సోదరుడైన తిరుపతి రెడ్డి ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొని స్థానిక ప్రజా ప్రతినిధులను అణిచివేసి ప్రోటోకాల్ పాటించకుండా కళ్యాణలక్ష్మి సిఎంఆర్ఎఫ్ రోడ్లు, ప్రభుత్వ భావనల భూమి పూజలు చేస్తూన్నారని తెలియజేశారు. అలాగే ఇటీవల బొంరాస్ పేట మండల సోషల్ మీడియా అధ్యక్షుడు నెహ్రూ నాయక్ భార్య సుమిత్ర బాయి రోడ్డు ప్రమాదంలో మరణించగా నేడు నెహ్రూ నాయక్ ను తన నివాసానికి పిలిచి పరామర్శించి పార్టీ నుండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి పార్టీ అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు.

వైద్య కళాశాల భవనాల నిర్మాణ స్థలం పరిశీలన

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



తెలంగాణం ఖమ్మం (జూలై 11): ఖమ్మం అర్బన్ మండలం బల్లెపల్లి, రఘునాథపాలెం మండలం రఘునాథపాలెం గ్రామాల్లో సుమారు 40 ఎకరాల్లో నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవనాల నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా, ఆదర్శ కళాశాలగా భవనాల నిర్మాణం ఉండాలని ఆయన అన్నారు. భవనాల నిర్మాణం నాణ్యతతో చేపట్టాలన్నారు. ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని, స్థల సమస్యలు ఉంటే త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఈ సందర్భంగా స్థలం అంత కలియ తిరుగుతూ, కళాశాలకు సంబంధించి భవనాల నిర్మాణం పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వర రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఖమ్మం ఆర్డీవో గణేష్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, తహశీల్దార్లు సిహెచ్.స్వామి, విల్సన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణం, సూర్యాపేట (జూలై 11): దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావిళ్ళ సీతారామయ్య డిమాండ్ చేశారు. గురువారం ఆ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్‌ను కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న ముఖ్యమైన సమస్యలు ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ లకు నగదు రహిత ఉచిత వైద్యం (ఇ.హెచ్.యస్) కల్పించాలన్నారు. పెండింగ్ లో ఉన్న నాలుగు డి ఏ లు తక్షణమే విడుదల చేసి క్వాంటం పీరియడ్ ను 15 సం.నుండి 12 సం.లుగా పరిగణించాలని కోరారు. పి.ఆర్.సి. అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమ న్యాయపరమైన డిమాండ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చొరవ చూపాలని కలెక్టర్ ను కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా శాఖ అధ్యక్షుడు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, కోశాధికారి హమీద్ ఖాన్, సీనియర్ సభ్యులు,జిల్లా శాఖ కార్యవర్గ సభ్యులు, మండల శాఖల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రాథమిక సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



మహిళా శక్తి పథకం సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్

తెలంగాణం ఖమ్మం (జూలై 11):మహిళలను ఆర్థికంగా శక్తిమంతులను చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, ఏపీఎం, సిఏ, మహిళా సమైక్య సంఘాల బాధ్యులతో మహిళా శక్తి పథక అమలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా శక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించి సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. సహకారం అందివ్వడం మహిళాశక్తి పథకంలో భాగమని ఆయన అన్నారు. జిల్లా, మండల మహిళా సమాఖ్యలు వారు స్వంతంగా నిర్వహించగలిగే యూనిట్లు ఎంచుకోవాలన్నారు. ఆయా యూనిట్ల నిర్వహణపై అనుభవం ఉంటే లాభసాటి అవుతుందన్నారు.

మహిళా శక్తి కుట్టు కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ కుట్టు పని అయిపోయినందున, ఖాళీగా ఉండగా, ప్రయివేటు పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ ఆర్డర్లు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మండలంలో ఎంపిడిఓ, ఏపీఎం, మండల సమైక్య లు సమావేశాలు ఏర్పాటు చేసుకొని మండల మహిళా శక్తి ప్లానింగ్ సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, సింగరేణి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుహాసిని, పెనుబల్లి మండల సమైక్య కోశాధికారి రాధిక, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలల పనులు త్వరగా పూర్తిచేయాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

తెలంగాణం ఖమ్మం (జూలై 11): అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ, ఇంజనీరింగ్ శాఖ, మండల సమాఖ్యలతో పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఇంజనీరింగ్ శాఖల వారిగా కేటాయించిన పాఠశాలలు, పనుల పూర్తిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలలు ప్రారంభం అయి తరగతులు నడుస్తున్నట్లు, అధికారులు వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని మంజూరు పనులు పూర్తిచేయాలన్నారు. నిధులకు ఎలాంటి సమస్యలేదని, పూర్తయిన పనులకు వెంట వెంటనే ఎంబి రికార్డ్ చేసి, చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపిడిఓ లు, ఎంఇఓలు మండల పరిధిలోని అధికారులతో సమీక్ష చేసి, మండలాల వారిగా పనుల పూర్తికి కార్యాచరణ సమర్పించాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు ప్రతి పాఠశాల సందర్శన చేయాలని, పనుల పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. విద్య, వైద్యం ఎంతో ప్రాముఖ్యత గల అంశాలని, విద్య పరంగా వసతుల కల్పనకు అధికారులుగా ఇది మంచి అవకాశమని తెలిపారు. మంచి పాఠశాలలు, మంచి వసతులు ఉంటే పిల్లల జీవితాలు మెరుగుపర్చుకోవడానికి మంచి అవకాశం ఉంటుందన్నారు. వచ్చే నెల రోజుల్లో అన్ని పాఠశాలల పనులు పూర్తయ్యేలా పకడ్బందీ కార్యాచరణ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, సిపిఓ శ్రీనివాస్, వివిధ శాఖల ఇఇలు, డిఇలు, ఏఇలు, పెనుబల్లి మండల సమైక్య అధ్యక్షురాలు, జిల్లా సమైక్య కోశాధికారి రాధిక, జిల్లాలోని మండల సమైక్య బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



నేరాల నిర్మూలనకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

తెలంగాణం, రామకృష్ణాపూర్ (జూలై 11):మంచిర్యాల జిల్లా కేంద్రం గురువారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల పులిమడుగు గ్రామంలో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ అదేశాల మేరకు, మంచిర్యాల డి.సి.పి భాస్కర్ ఉత్తర్వులు ప్రకారం బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ పర్యవేక్షణలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏ సి పి మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని , కాలనీ లో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని లేదా ఏవైనా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాలు, సైబర్ మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. గ్రామంలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. మందమర్రి సీఐ మాట్లాడుతూ సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, ఆత్మహత్యలు, లైంగిక వేదింపులు, గంజాయి వంటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాల పై, వివిధ చట్టాలపై, షీ టీమ్ , డయల్ 100 గురించి అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ.రవికుమార్ మందమర్రి సర్కిల్ సీఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్.ఐ. రాజశేఖర్ తాళ్ళగురిజాల, బెల్లంపల్లి ఒకటవ టౌన్, యస్.ఐ లతో పాటు ఇద్దరు ఆర్ ఎస్ ఐ లు స్పెషల్ అర్మ్‌డ్ సిబ్బంది మందమర్రి సర్కిల్ పరిధిలో గల 60 మంది పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు 250 మంది హాజరైయ్యారు.

మండలంలో ఉచిత ఎల్ .ఎస్.డి వాక్సినేషన్

తెలంగాణం, వెల్గటూర్ (జూలై 11) : జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో వెటర్నరీ డిపార్ట్‌మెంట్ అధ్వర్యంలో ఉచితంగా ఎల్.ఎస్.డి వాక్సినేషన్ వేశారు. మండల కేంద్రంలోని 22 కోటిలింగాల గ్రామంలోని 19 ఆవులకు , ఎడ్లకు మరియు లేగలకు ఉచితంగా ఎల్.ఎస్.డి వ్యాక్సిన్ వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య అధికారిని డాక్టర్ శ్రీప్రియ, వెటర్నరీ అసిస్టెంట్ నాగరాజు ,తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ఘనంగా స్వాగతం

తెలంగాణం, వీణవంక (జూలై 11): తెలంగాణ మోడల్ స్కూల్ ఘన్ముక్లలో 6 వ తరగతి విద్యార్థులకు స్వాగతం చెబుతూ ఏర్పాటు చేసిన "ఆరంబ్" కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 7 వ తరగతి మరియు 6 వ తరగతి విద్యార్థులు నృత్యాలు, నాటికలు, ఇతర సాంస్కృతిక అంశాలు ప్రదర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ వేణు గోపాల రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు వివిధ అంశాలలో ప్రతిభ వ్యక్తీకరించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని, మోడల్ స్కూల్ లో 6 వ తరగతిలో చేరిన విద్యార్థి ఇంటర్మీడియట్ వరకు 7 సంవత్సరాలు చదువుకునే అద్భుత అవకాశం లభిస్తుందని చెప్పారు. విద్యార్థుల ఉపన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్, శ్రీకాంత్, సతీష్ పాల్గొన్నారు.

విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావద్దు

మానసిక వైద్య నిపుణులు డాక్టర్ జీ రమణ



తెలంగాణం, కామారెడ్డి (జూలై 11) : కామారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధ్వర్యంలో జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల సదాశివనగర్ మానసిక ఆరోగ్య కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సీజనల్ వ్యాధులతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమేనని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ఆస్మా తెలిపారు. ఈ కార్యక్రమానికి మానసిక వైద్య నిపుణులు డాక్టర్ జి. రమణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అయ్యామని, తక్కువ మార్కులు వస్తున్నాయని, సమాజంలో అవహేళనకు గురవుతున్నామని క్షణికావేశాలకు లోనయ్యి ఆత్మహత్యలు చేసుకోవద్దని భవిష్యత్తులో చాలా రకాల అవకాశాలు ఉంటాయని అందుకు తగు విధంగా మానసిక పరిపక్వత తయారవ్వాలని సూచించారు. అంతేకాకుండా ఈ వయసులో మత్తుపదార్థాల జోలికి అస్సలు వెళ్లకూడదని, మొబైల్ ఫోన్ వినియోగం ఎక్కువగా చేయకూడదని అన్నారు. అవసరమైనంత మేరకు మాత్రమే మొబైల్ వాడకం జరపాలని కానీ వాటికి బానిస కావద్దని తెలిపారు. ఇటీవల ఆత్మహత్యలు పెరుగుతున్న క్రమంలో జరిపిన సర్వేల్లో ఇవే విషయాలు స్పష్టం చేశాయని ఈ యుక్త వయస్సులో ప్రేమలకు సైతం తావివ్వొద్దని అవి ఆకర్షణ మాత్రమేనని, ఆ ఆలోచనలను పక్కకు పెడుతూ చదువుపై దృష్టి పెట్టి లక్ష్యానికి చేరువ కావాలని అన్నారు. తల్లిదండ్రులు, అధ్యాపకులు చెప్పిన మాటలను వినాలని మానసిక అనారోగ్యానికి గురి కావద్దని తెలిపారు. అలాగే ఎవరికైనా మానసిక ఆందోళనకు గురవుతే నేరుగా టోల్ ఫ్రీ నెంబర్ 14416కి కాల్ చేసి సందేహాలను నివృత్తి చేసుకుంటూ మానసిక ఆరోగ్యం పై దృఢత్వాన్ని పెంచుకోవాలని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ అజ్మల్ ఖాన్ మాట్లాడుతూ వైద్యులు చెప్పిన విషయాలు ప్రస్తుత సమాజంలో జరుగుతున్నాయని విద్యార్థులు అటువంటి వాటికి దూరంగా ఉంటూ ఆరోగ్యాలను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ డాక్టర్ రాహుల్ కుమార్, అధ్యాపకులు సుధాకర్, చంద్రశేఖర్, మల్లయ్య మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి ముందు పార్క్ చేసిన బైక్ చోరీ

తెలంగాణం, ఖమ్మం (జూలై 11) : ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణం లోని శ్రీనివాస టాకీస్ రోడ్ లో ఓ వ్యక్తి ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న బైక్ ను గుర్తు తెలియని వ్యక్తి అపహరించాడు.నడుచుకుంటూ వచ్చిన ఓ యువకుడు ఇంటి ముందు నిలిపి ఉంచిన బైక్ ను స్టార్ట్ చేసుకుని అక్కడ నుంచి తీసుకెళ్లాడు. అయితే ఈ దృశ్యాలు సమీపంలోని సీసీటీవీ కెమెరాల్లో నమోదు అయ్యాయి. ఇటీవల సత్తుపల్లి పట్టణంలో వరుస బైక్ దొంగతనాలు కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా బైక్ దొంగతనాలకు పాల్పడే వారిలో యువత ఎక్కువగా ఉంటున్నారు. బైక్ దొంగతనాలపై పోలీస్‌లు దృష్టి సారించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం

పట్టుకున్న గ్రామస్తులు

తెలంగాణం, భద్రాద్రి కొత్తగూడెం (జూలై 11) : టేకులపల్లి మండలం మద్రాస్ తండా శివారులో తరలించేందుకు సిద్ధంగా ఉన్న 75 బస్తాల రేషన్ బియ్యం గ్రామస్తులు పట్టుకున్నారు. బియ్యాన్ని స్థానిక నాయకుడు, అతనే రేషన్ డీలర్ గా ఉంటూ, ఈ బియ్యాన్ని తరలిస్తున్నట్టు గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు అక్రమంగా తరలిస్తున్న బియ్యం పై అధికారులు దృష్టి సారించాలని గ్రామస్తుల కోరుతున్నారు.



ఎం.హెచ్.ఆర్.డి స్కాలర్షిప్‌కు ఎంపికైన విద్యార్థినులు

తెలంగాణం, తిరుమలగిరి (జూలై 11)

మానవ వనరుల అభివృద్ధి శాఖ స్కాలర్ షిప్ కు మండల మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్ విద్యార్థినిలు చల్లా కళ్యాణి, కన్నెబోయిన మమతలు ఎంపికైనట్లు గురువారం ప్రిన్సిపల్ వేముల బాలరాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్‌లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ స్కాలర్షిప్‌కు ఎంపిక చేస్తారని తెలియజేశారు. ఇందులో ఎంపికైన విద్యార్థికి రూ. 70000 ఇస్తారని వాటిని డిగ్రీలో ప్రతి ఏడాదికి రూ.10000 మరియు పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో ప్రతీ ఏడాదికి రూ:20000 చొప్పున స్కాలర్షిప్ గా అందజేస్తారని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థినిలను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

రైతు మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్

తెలంగాణం, కుత్బుల్లాపూర్ (జూలై 11): రైతు కృష్ణారెడ్డి మరణానికి కారణమైన కబ్జాదారులను కఠినంగా శిక్షించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ గ్రామంలోని కబ్జాదారుల ఇబ్బందులకు తట్టుకోలేక ఇంటి నుండి వెళ్లిపోయిన కొడుకు వార్త వినడం వలన తండ్రి మృతిచెందడం కుటుంబానికి తీరనిలోటని అన్నారు. గురువారం సీపీఐ నియోజకవర్గ నాయకులు బౌరంపేట్ లోని మాధవరెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఉమా మహేష్ మాట్లాడుతూ త్రిపుర ల్యాండ్ మార్క్ యాజమాన్యం దుర్మార్గంగా రైతు దొంతిరెడ్డి కి చెందిన భూమిని అక్రమించాలని సుమారు సంవత్సరం నుండి ప్రయత్నిస్తూన్నారని రైతు అమ్మను అని కృతనిశ్చయంతో ఉండటం వల్ల గతంలో కొంతమందిని తీసుకువచ్చి రెండు సార్లు కొట్టించారని తెలిపారు. ఈ విషయం పై నాలుగు ఎఫ్ ఐ ఆర్ కేసులు నమోదయ్యాయిని, కోర్టు కూడా రైతుకు మద్దతు ఇవ్వడంతో ఇతరమార్గాలను ఎంచుకొని ఇబ్బందులకు గురిచేయడం వల్లే ఏమి చెయ్యలేక తను వెళ్లిపోవాల్సి వచ్చిందని సీపీఐ నాయకులతో రైతు మాధవరెడ్డి చెప్పారన్నారు. పోలీస్ అధికారులు వెంటనే కబ్జాదారుల పై కేసులను నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని క్రతువులు అయ్యిపోయాక కమీషనర్‌ను కలిసి వారికి న్యాయం చేయడానికి సీపీఐ ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్,అశోక్ రెడ్డి, యాదయ్య,ఆంజనేయులు, ప్రభాకర్ పాల్గొన్నారు.



ఆరోపణలు చేస్తే నీ ఇంటిని ముట్టడిస్తాం..!!

తెలంగాణం, మంథని (జూలై 11): మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ల నాగరాజు గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిన్న మాజీ శాసనసభ సభ్యులు పుట్ట మధు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మా నాయకులు శ్రీధర్ బాబు, శీనుబాబులపై అసత్యపు ఆరోపణలు చేస్తే నీ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. శ్రీపాదరావు మంథని నియోజకవర్గానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎనలేని సేవలు అందించారు. వారి విగ్రహ విగ్రహాన్ని నెలకొల్పితే తప్పేంటని అన్నారు. శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలో బహుళ జాతి కంపెనీలను తీసుకొచ్చి ఈ ప్రాంతంలో ఉన్నటువంటి యువతీ యువకులకు ఉపాధి కల్పించడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. మాజీ జడ్పీటీసీ పుట్ట మధు ఈ ప్రాంతంలో ఈ ప్రాంతంలో ఫ్యాక్షనిజాన్ని పురికొల్పుతున్నాడని ఆరోపించారు. రామగిరి యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పైన వచ్చిన ఆరోపణలు చట్టం తన పని తను చేసుకుంటూ పోతదని సదరు వ్యక్తి ప్రస్తుతం జైల్లో ఉన్నాడని అవగాహన రాహిత్యంతో పుట్ట మధు మాట్లాడుతున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉదరి శంకర్, నాగుల రాజయ్య,కొమ్ము సమ్మయ్య, ఆరెల్లి కిరణ్, జనగామ సడవలి రాంపెల్లి సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి భద్రత స్కీమ్

అందజేసిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

తెలంగాణం, సూర్యాపేట (జూలై 11): పోలీసు సిబ్బంది కుటుంబాలకు బాసటగా పోలీసు భద్రత పథకం నిలుస్తున్నది అని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అన్నారు. సూర్యాపేట పట్టణ పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న ఏఎస్ఐ అంజయ్య కాలంగా మరణించారు. ఇతని కుటుంబ సభ్యులకు పోలీసు భద్రత స్కీమ్ ద్వారా నగదు చెక్కును కుటుంబ సభ్యులకు గురువారం జిల్లా ఎస్పీ తన కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుంది. భద్రత పథకం సిబ్బంది కుటుంబాలకు బాసట ఉంటున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ మంజు భార్గవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, పోలీసు సమంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, సంఘం సభ్యులు, మృతుని కుటుంబ సభ్యులు ఉన్నారు.

"రియల్టర్ కేకే" హత్యకు పక్కా స్కెచ్..!

బాడీగార్డ్ గా వచ్చి భయంకరంగా చంపాడు



తెలంగాణం,షాద్ నగర్ (జులై 11): నమ్మిన వాళ్లు వెంట సోపతి చేసిన వాళ్లే రియాల్టర్ కేకేను హతమార్చేందుకు పక్కా స్కెచ్ వేశారు. ఆది నుండి అంతం వరకు రియాల్టర్ కుమ్మరి కృష్ణ ఉదంతం వివాదాస్పదమే..!వ్యాపార లావాదేవీల విషయంలో తన మన తేడా లేకుండా క్రిమినల్ బుర్రలు ఉపయోగించేవాడని అతనితో దగ్గరగా వ్యాపారం చేసిన వాళ్ళు చెబుతున్నారు. దాదాపు పదివేల కోట్ల రూపాయల ఆస్తులను కూడగట్టిన కుమ్మరి కృష్ణ జంట నగరాల్లో కేకే కన్వెన్షన్ ద్వారా అందరికీ సుపరిచితుడు. రియల్ రంగంలో బాగా అందెవేసిన చెయ్యి. నిన్న షాద్ నగర్ పట్టణ శివారులోని కమ్మదనం గ్రామంలో ఉన్న కేకే ఫామ్ హౌస్ లో తన అంగరక్షకుడుగా ఉన్న బాబా చేతిలో దారుణ హత్యకు గురయ్యాడు. ఇంట బయట అనేక వివాదాలు చుట్టుముట్టిన నేపథ్యంలో కేకే హత్య ఇప్పుడు రియల్ వ్యాపారంగంలో సంచలనం రేపుతుంది. భూ కబ్జాలు, దౌర్జన్యం, తెలివితేటలు ప్రదర్శిస్తూ సామాన్యుల భూములను తీసుకొని వారిని ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాపే నైజం ఉన్న రియల్టర్ కేకేను పగ ప్రతికాలంతో చంపి ఉండొచ్చని అతనితో దగ్గరగా వ్యాపారం చేసిన వారు కొందరు అంటుండగా, మరికొందరు కుటుంబ తగాదాల వల్లే బాబాతో హత్య చేసి ఉంటారని మరికొందరు అంటున్నారు.

హత్య తర్వాత నిందితులు పోలీసులకు లొంగిపోయినట్టు విశ్వసనీయ సమాచారం. రియాల్టర్ కేకే వ్యవహారంలో మరిన్ని ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూసే అవకాశాలు లేకపోలేదు. కేకేకు బహు భార్యత్వ సమస్యలు కూడా ఉన్నాయి. ఆయనకు ముగ్గురు భార్యలని ఒకరు మృతిచెందగా మరో ఇద్దరుతో ఉంటున్నారని చెబుతున్నారు. రియాల్టర్ కేకే వద్ద గతంలో సుదీర్ఘకాలం పనిచేసిన బాబా కెకె చెప్పిన అనేక పనులు చేశాడని తెలుస్తుంది. అనేక కేసుల్లో ఆక్రమణల్లో వీరి భాగస్వామ్యం ఉన్నట్టు సమాచారం. అయితే కేకే ఇటీవల కాలంలో బాబాలు పనిలోని తీసేశారు.15 రోజుల క్రితం కాళ్ళ వేలపడి బాబా మళ్లీ కేకే వద్ద పని కుదుర్చుకున్నాడు. వచ్చిన కొద్ది రోజుల్లోనే నమ్మకం గా నటించి చివరకు కేకేను కడతేర్చాడు.

అంటే ఈ ఉదంతంలో బాబా ఉద్దేశపూర్వకంగా అతని వెనుక ఎవరో ఉంటూ ఈ పని చేయించారని క్లియర్ కట్ గా అర్థమవుతుంది. శత్రువులు ఎవరు అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. స్థానిక ఏసిపి ఎస్సీ రంగస్వామి నేతృత్వంలో దర్యాప్తు బృందాలు పరిశోధన చేపట్టాయి. నమ్మినవాడే నయవంచకుడయ్యాడు.. సహాయకుడిగా ఉంటూనే యజమాని ప్రాణం తీశాడు బాబా. ఏది ఏమైనప్పటికీ రియల్ ఎస్టేట్ వ్యాపారి కేకే హత్య సంచలనంలా ఈ ప్రాంతంలో దావనంలా వ్యాపించింది. ఇదిలా వుంటే రియల్టర్ కృష్ణ హత్య కేసులో ట్విస్ట్ వెలుగులోకి వచ్చింది.

కమ్మరి కృష్ణ కొడుకుల హస్తం ఉందా అనే సమాచారాన్ని కాప్స్ కూపి లాగుతున్నారు. గతంలో కన్న కొడుకులను చంపడానికి కమ్మరి కృష్ణ సుపారి ఇచ్చినట్లు సమాచారం.అయితే ఇద్దరు కొడుకులు ప్రాణాలతో త్రుటిలో బయట పడినట్లు విశ్వసనీయ సమాచారం. 30 సంవత్సరాల వయసు ఉన్న కొడుకులు ఉండగా కృష్ణ రెండో వివాహం చేసుకున్నట్లు వెలుగులోకి వచ్చింది. అప్పటి నుండి కమ్మరి కృష్ణపై కొడుకులు పగ పెంచుకున్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పథకం ప్రకారం మర్డర్ చేసినట్లు గుర్తించారు.ఇందులో ఇంకా ఎవరైనా ప్రమేయం ఉందని దానిపై సమాచారాన్ని సేకరించే పనిలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అంతేకాకుండా..కృష్ణ విషయంలో మరో ట్విస్ట్ కూడా వెలుగులోకి వచ్చింది. వివాదాస్పద భూములను కొనుగోలు చేయడమే కృష్ణ నైజంగా కుటుంబ సభ్యులు తెలిపారు. అందులో భాగంగానే ఈ హత్య జరిగి ఉండవచ్చని కుటుంబ సభ్యుల అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



పూర్వ ప్రాథమిక విద్య ఎంతో ఉత్తమమైనది

తెలంగాణం, హుజూర్‌నగర్ (జూలై 11): విద్యార్థి దశలో పూర్వ ప్రాథమిక విద్య ఎంతో ఉత్తమమైనదని ప్రియదర్శిని విద్యాసంస్థల చైర్మన్ రెడ్డి అన్నారు. గురువారం హుజూర్ నగర్ పట్టణంలోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో అంగన్వాడీ టీచర్లకు నిర్వహించిన పూర్వ ప్రాథమిక విద్య శిక్షణ తరగతులు ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్య విద్యార్థి దశకు పునాది అని,ఈ దశలో విద్యార్థులను ఎంత ఉత్తమంగా తీర్చిదిద్దితే అంతగా వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకుంటారని అన్నారు. ఎలాంటి కల్మషం లేని పసి హృదయాలను అంగన్వాడీ టీచర్లు అక్కున చేర్చుకుని ఆటపాటలతో తర్ఫీదుని ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపివో హేమ దేవి, ప్రిన్సిపాల్ రవీందర్, పూర్వ ప్రాథమిక విద్య మాస్టర్ ట్రైనర్స్ నాగరాణి, వసంతలక్ష్మి, సూపర్వైజర్స్ నిర్మల, రమాదేవి, రాజ్యలక్ష్మి, యశోద, సునీత, ఉపేందర్ అమ్మ వైష్ణవియన్ కోఆర్డినేటర్ రాజేష్, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

అడ్వకేట్ పై దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి

తెలంగాణం, సూర్యాపేట (జులై 11): సిద్దిపేట జిల్లా కేంద్రంలో టూ టౌన్ పరిధిలో న్యాయవాది రవి పై భౌతిక దాడికి పాల్పడిన ఇన్స్పెక్టర్, ఏఎస్ఐ పై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి కార్యదర్శి దపుకు మల్లయ్యలు డిమాండ్ చేశారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని కోర్టుల సముదాయం ఎదురుగా దాడికి నిరసనగా కోర్టు విధులు బహిష్కరించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నూతన చట్టాలు అమల్లోకి వచ్చాక న్యాయవాదులపై వరుసగా దాడులు జరగడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. న్యాయవాదిపై అకారణంగా దాడి చేసిన సీఐ, ఏ ఎస్ ఐ ల పై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సీనేపల్లి సోమేశ్వర్, మారపాక వెంకన్న, ఏపూరి శంకరయ్య, మీలా రమేష్, అనంతుల సందీప్ గౌడ్, సుంకర రవి కిరణ్, అన్నెం రామకృష్ణ,శివ తదితరులు పాల్గొన్నారు.



మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

తెలంగాణం, దిలావర్‌పూర్(జూలై 11)

మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని నిర్మల్ జిల్లా డిఆర్డిఓ విజయలక్ష్మి అన్నారు. గురువారం దిలావర్పూర్ మండలంలోని సిర్గాపూర్, న్యూ లోలం, దిలావర్పూర్ గ్రామ పంచాయతీలలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా డిఆర్డిఓ విజయలక్ష్మి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు చెట్లు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ప్రతి గ్రామంలో ఇచ్చిన లక్ష్యాన్ని నెరవేర్చాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీఓ దివ్య రెడ్డి పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోహన్ రెడ్డిని కలిసిన మానాల ప్రజాప్రతినిధులు

తెలంగాణం, రుద్రంగి (జూలై 11) : రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామానికి చెందిన మానాల మోహన్ రెడ్డి తెలంగాణ స్టేట్ కోఆపరేటివ్ లిమిటెడ్ చైర్మన్ ఎన్నికై గురువారం హైదరబాద్ లో పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రుద్రంగి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూం జలపతి తోపాటు మానాల గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు మోహన్ రెడ్డిని కలిసి పూల గుచ్చం ఇచ్చి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ మారు మూల గ్రామంలో పుట్టిన మోహన్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్త నుండి నేడు తెలంగాణ స్టేట్ కోఆపరేటివ్ లిమిటెడ్ చైర్మన్ గా ఎదగడం మా గ్రామానికే గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

మానవతరాయ్‌ని హెచ్చరించిన కందుకూరు బాబు

ఎస్సీ సెల్ తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు కందుకూరు బాబు

తెలంగాణం, తిరుమలగిరి (జూలై 11): ఉస్మానియా ఉద్యమ కెరటం, తుంగతుర్తి అభివృద్ధి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ గురించి ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదని బీఆర్ఎస్ అనుబంధ ఎస్సీ సెల్ తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు కందుకూరు బాబు మానవతరాయ్, కైలాస్ నేత, వెంకటేష్‌లను తీవ్రంగా హెచ్చరించారు. గురువారం ఆయన తిరుమలగిరిలో విలేకరులతో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో జరిగిన ఉద్యమంలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఎన్నో పోరాటాలు ఎన్నో త్యాగాలు చేసి చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన ఉద్యమంలో ఎన్నో కేసులు ఉన్నా జైలు పాలై ఉద్యమంలో చురుకువ పాల్గొని తుంగతుర్తి నుండి రెండు పర్యాయాలు శాసనసభ్యులుగా గెలిచిన గాదరి కిషోర్ కుమార్ ను విమర్శించే అర్హత వారికి లేదని ఆయన ఖండించారు. మతి లేని మానవతారాయ్ గాదరి కిశోరన్న గురించి మాట్లాడితే ఊరుకొనేది లేదని అన్నారు. ఇంకోసారి మా నాయకుల గురించి నోటికొచ్చినట్టు మాట్లాడితే బట్టలు విప్పి ఆర్ట్స్ కళాశాల ముందు నిలబెడుతం ఖబర్దార్ అని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో కార్పొరేషన్ పదవి కాదుగా ఓయులో నీకు అటెండర్ పోస్టు కూడా దొరకదు మానవతరాయ్ అని ఘాటుగా స్పందించారు. రేవంత్ రెడ్డి ఓ యువిద్యార్థులు బీరు, బిర్యానీలకు ఆశ పడుతారు అన్నప్పుడు మానవతరాయ్ ఎక్కడ పడుకున్నావు అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ముట కోసం బీఆర్ఎస్ పార్టీలో చేరి రేవంత్ రెడ్డిని నోటికీవొచ్చినట్టు మాట్లాడిన నువ్వు నీతులు చెప్పితే ఎవ్వరూ నమ్మరు అని అన్నారు.



ప్రభుత్వ స్కూల్ విద్యార్థుల కోసం ఆర్టీసీ బస్సు

తెలంగాణం, నిర్మల్ (జూలై 11) : ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం ఆర్టీసీ బస్సు వేయడం అభినందనీయమని పి ఆర్ టి యు తెలంగాణ నిర్మల్ జిల్లా శాఖ అధ్యక్షులు యాటకారి సాయన్న అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల కస్బా నిర్మల్ లో బాగలవాడ ప్రాంతానికి చెందిన అనేక మందికి మహాలక్ష్మి టెంపుల్ డబుల్, కలెక్టరేట్ ముందుగల డబుల్ బెడ్ రూమ్‌లో బెడ్రూంలో రావడంతో వారందరు అక్కడికి మారారు. ఏ విద్యార్థి బడి మానేయకుండా చూసే ప్రయత్నంలో అక్కడికి పాఠశాల బృందం వెళ్లి, అందరి పాఠశాలలో మళ్ళీ రావడానికి ఉపాధ్యాయులందరి సహాయ సహకారాలతో ప్రతిరోజు స్కూలుకు 72 మంది విద్యార్థులను తీసుకురావడం పంపడం జరిగింది. ఈ విధంగా జరుగుతున్న క్రమంలో ఈనాడు పేపర్, అమ్మ ఛానల్ తదితర పత్రికల్లో వచ్చిన వార్తలకు జడ్జి, కలెక్టర్ స్పందించి మహాలక్ష్మి వాడ నుండి కలెక్టరేట్ ముందుగా డిగ్రీ కాలేజ్ ముందర నుండి శివాజీ చౌరస్తా, నగరేశ్వర్ వాడ వరకు నేడు ప్రారంభించిన సందర్భంగా పి ఆర్ టి తెలంగాణ నిర్మల్ జిల్లా శాఖ పక్షాన జిల్లా జడ్జికి కలెక్టర్ కి ఆర్టీసీ మేనేజర్ వారి బృందానికి అభినందనలు తెలియడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, పిడి వెన్నెల భూమన్న, అతరుద్దీన్, తఫీముద్దీన్, దశరథ్, లక్ష్మీనారాయణ, తులసి దాస్, ఆర్టీసీ సిఐ వారి బృందం తదితరులు పాల్గొన్నారు.



బాధితులకి అండగా శ్రీ రామకృష్ణ సేవ ట్రస్టు

తెలంగాణం, మంగపేట (జూలై 11): ములుగు జిల్లా మంగపేట మండలం రమనక్క పేట గ్రామనికి చెందిన పొనగంటి రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారు నిరుపేదకుటుంబానికి చెందిన వారని గ్రామస్తులు శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశా నాగరమేష్‌కు తెలియ జేశారు. వెంటనే స్పందించిన గురువారం ట్రస్ట్ సభ్యులను వారి ఇంటికి పంపించారు. మృతుడి కుటుంబ సభ్యులను కలిసిన ట్రస్ట్ సభ్యులు వారిని పరామర్శించారు. మనోధైర్యంగా ఉండాలని చెప్పి చైర్మన్ ఆదేశాల మేరకు రెండువేల రూపాయలు, 25 కేజీల బియ్యాన్ని అందజేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ జిల్లాలో నిరు పేదలకు ఏ కష్టం వచ్చినా వెంటనే గుర్తొచ్చేది శ్రీ రామకృష్ణ సేవ ట్రస్టు, చైర్మన్ నాగ రమేష్ అతనికి ఫోన్ చేసి విషయం చెప్పగానే వెంటనే స్పందించి సహాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఇందారపు రమేష్, బట్టా యుగేందర్,మాటూరి నాగేంద్ర బాబు,మాటూరి రామకృష్ణ,కూనారపు చంటి, మంచర్ల కిషోర్, మంచర్ల కన్నయ్య,మునిగెల మహేష్,తిరుపతి,తోకల గౌరీ, కర్రీ వర్మ,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



విద్యతోనే సమాన అవకాశాలు

తెలంగాణం, సూర్యాపేట (జూలై 11): విద్యార్థులు చదువుతూనే గౌరవం లభిస్తుందని తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట మండలంలోని ఇమాంపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, తెలంగాణ మోడల్ స్కూల్ ఇమాంపేట బాలికల వసతి గృహానికి విద్యార్థులకు పరుపులు, బెడ్ షీట్లలను పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులకు సంపూర్ణ విద్య ద్వారానే దేశంలోని అత్యున్నత పదవులకు అవకాశాలు లభిస్తాయని, ప్రతి ఒక్క విద్యార్థి శ్రద్ధతో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. ఈ విద్యాలానికి సంబంధించి ఎటువంటి సమస్య ఉన్న తీర్చడానికి నేను సిద్ధంగా ఉన్నానని అందుకు తన సహకారం తీసుకోవాలని సూచించారు. 70 లక్షల రూపాయలతో గదుల నిర్మాణం, విద్యుత్ ట్రాన్స్ఫారం ఏర్పాటు, నీటీ ట్యాంకర్లను, కుళాయిలను ఏర్పాటు చేయించారు. దాతలు పాఠశాలకు ఏమైనా బహుమానం చేయాలంటే ఫ్యాన్లు, టూబ్ లైట్లు, ఫర్నిచర్ సహాయం చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం కాసరాబాద అపూర్వ బదిరుల పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటించి పాఠశాల స్థితిగతులను చూసి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గట్టు శీను, షఫీ ఉల్లా, ముదిరెడ్డి రమణారెడ్డి, వెలుగు వెంకన్న, పిల్లల రమేష్ నాయుడు, ఫారుక్, ధర్మ, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్యను అందించాలి

డిజిటల్ బోధనా తరగతులు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



తెలంగాణం, జయశంకర్ భూపాలపల్లి,(జూలై 11): విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేసి విద్యార్థులకు సకల సదుపాయాలు అందించాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా పాఠశాలల ఆవరణలో చింత, ఉసిరి, వెలగ, కరివేపాకు, మునగ వంటి మొక్కలు నాటించాలన్నారు. 9వ తరగతి విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన పేర్కొన్నారు. 9వ తరగతి విద్యార్థి యూనిఫామ్ ధరించకపోవడంతో యూనిఫామ్ ఎందుకు వేసుకోలేదని కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ రోజు తన పుట్టినరోజని శివాజీ అనే విద్యార్థి తెలుపగా విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ టివిని పరిశీలించారు. డిజిటల్ టివి ద్వారా విద్యార్థులు పాఠాలు వినేందుకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని 10 పాఠశాలలో హెచ్ డి ఎఫ్ సి సి ఎస్ ఆర్ నిధులతో 10 టివిలు ఏర్పాటు చేసి వాటి ద్వారా విద్యాబోధన జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి భోజనం చేశారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టాలని, ఈ వారంలో మూడు రోజులు కోడిగుడ్లు అందించాలని ఆయన సూచించారు. పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని, మున్సిపల్ చట్టం ప్రకారం పరిశుభ్ర చేపించు బాధ్యత మున్సిపాలిటీదేనని, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి ఆవరణలో వ్యర్థాలను, పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్ర చేయాలని కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రాజేందర్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

తెలంగాణం, మందమర్రి (జూలై 11): మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియ ఒప్పంద కార్మికులు హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు ద్వార వేతనాల అకౌంట్ పొందివుండటం ద్వార సదరు బ్యాంకు వారు ఖాతాదారులకు అందిస్తున్న ప్రయోజనాలు పొందాలని ఎస్ఓటు జీఎమ్ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సింగరేణి డైరెక్టర్ (పా) ఆదేశాల మేరకు గురువారం జి.ఎం ఆఫీస్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాలులో సింగరేణి, హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు వారి మధ్య జరిగిన అవగాహణ ఒప్పందంలో ప్రమాద భీమా పై అవగాహణ కల్పించారు. హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు ఖాతా కలిగివున్న కార్మికులకు ప్రమాదంలో మృతి చెందితే రూ.20 లక్షల ప్రమాద భీమా అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా కార్మికుడు డెబిట్ కార్డు నెలలో ఒకసారి ఉపయోగించినా రూ.10 లక్షల అదనపు భీమా ప్రయోజనం పొందడానికి వీలవుతుందని పేర్కొన్నారు. కార్మికుడు ప్రమాదంలో మృతి చెందిన సంధర్భంలో కుటుంబంలో 18 సంవత్సరాల లోపు పిల్లలు ఎవరైనా ఉండి చదువుకున్నట్లయితే వారికి రూ.4 లక్షల ఆర్థిక సహాయం హెచ్ డి ఎఫ్ సి అందిస్తుందని తెలిపారు.

ప్రమాదంలో అంగవైకల్యం పొందిన సంధర్భంలో రూ.20 లక్షల భీమా సదుపాయం అందుతుందని కార్మికుడు అనారోగ్య కారణాలతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నప్పుడు రోజుకు రూ.1000 చొప్పున 15 రోజుల పాటు ఆర్థిక సహాయం, ఏడాదిలో గరిష్టంగా రూ.15 వేల ఆర్థిక సహాయం పొందవచ్చునని తెలిపారు. ఈ మేరకు సింగరేణి, హెచ్ డి ఎఫ్ సి మధ్య జరిగిన అవగాహణ ఒప్పందం ద్వార కార్మికులకు జరుగు ప్రయోజనాన్ని కార్మికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సీనియర్ పి.ఓ విశ్రాంత్, డివైపిఎం ఆసిఫ్, మరియు అన్ని గనుల సంక్షేమ అధికారులు, పాల్గొన్నారు.

ఆలయం భూముల కౌలు వేలం వాయిదా

ఆలయ ఈవో లక్ష్మణరావు

తెలంగాణం, సూర్యాపేట (జూలై 11): సూర్యాపేట ఎమ్మార్వో ఆఫీసు సమీపంలోని శ్రీవిశ్వనాథ స్వామి ఆలయానికి స్థానిక సీతారామపురంలో వున్న రెండెకరాల 37 గుంటల భూమి కౌలుకు గురువారం ఉదయం 10.30 కు వేలం పాట నిర్వహించగా రైతులెవ్వరూ హాజరు కాలేదు. వేలంపాట కోసం 10 వేల రూపాయలు డిపాజిట్ చెల్లించవలసి వుండగా ఎవ్వరూ ముందుకు రాలేదు. ఈ సందర్భంగా వేలంపాటను జూలై నెల 18 వ తేదికి వాయిదా వేస్తున్నట్లు నల్గొండ డివిజన్ దేవాలయాల ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, ఆలయ ఈవో లక్ష్మణరావు తెలిపారు. స్థానికంగా వున్న దేవాలయాలకు ఆలయ కమిటీలు లేవని పలువురు భక్తులు తెలిపారు. ఈవోలకు పనిభారం పెరిగింది. తాను ఒక్కడే 18 ఆలయాల నిర్వహణ భాధ్యతలను చూడవలసి వస్తుందని, అందుకే ఆలయానికి సంబంధించిన సమాచారం అందించలేక పోతున్నట్లు ఈవో లక్ష్మణరావు ఈ సందర్భంగా తెలిపారు. దేవాలయ అభివృద్ధి కోసం ఆలయ కమిటీ వేసి భూమి కౌలుకు రైతులను ఒప్పించాలని భక్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్రశర్మ పాల్గొన్నారు.



పిల్లల చేత వెట్టిచాకిరి చేయిస్తే కఠిన చర్యలు

జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్

తెలంగాణం, వనపర్తి (జూలై 11): జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు ఉన్నట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్, పోక్సో కేసులపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 1 నుండి 31 వరకు జరిగే ఆపరేషన్ మస్కాన్ బృందాల ద్వారా పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. హోటళ్ళు, కిరానం షాపులు, ఇటుక భట్టి, పత్తి చేలల్లో ఎక్కడైనా బడి ఈడు పిల్లలు పని చేస్తూ ఉంటే రెస్క్యూ చేయాలని సూచించారు. పిల్లల చేత ఎక్కడైనా వెట్టిచాకిరి చేయిస్తున్నట్లు తెలిస్తే కేసులు బుక్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెస్క్యూ చేసిన పిల్లలకు, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి పిల్లలను విద్యా సంస్థలలో చేర్పించాలని సూచించారు. చైల్డ్ కేర్ సెంటర్ల లో దోమలు వ్యాప్తి చెందకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిబాయి, విద్యా శాఖ నుండి ఏ.డి. నరహరి, హెల్త్ నుండి పరిమళ, ఆర్.డి ఎస్ స్వచ్ఛంద సంస్థ నుండి చిన్నమ్మ థామస్, డీసీపీఓ రాంబాబు, సి.డబ్ల్యూ.సి. మెంబర్ వనజ కుమారి, పోలీస్ శాఖ నుండి రవి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



మహిళల భద్రతే షీటీం బృందాల లక్ష్యం

అవగాహన కార్యక్రమంలో అధికారులు

తెలంగాణం, చివ్వేంల (జులై 11) : సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు షీ టీం ఎస్ఐ బి ప్రవీణ్ కుమార్, చివెముల ఎస్సై ఎస్ఐ రత్నం, చివేముల మండల కేంద్రంలో గల జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో సుమారు 200 మంది బాలికలకు జిల్లాలో షీ టీమ్స్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆకతాయిల నుంచి మహిళలలను, యువతిలను రక్షించేందుకు సమాజంలో ధైర్యంగా జీవించేందుకు భరోసా ఇవ్వాలని మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సత్వరమే స్పందించి చర్యలు తీసుకుంటున్నామని, జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా షీ టీం బృందాలు నిఘా పెడుతూ మహిళలు సమాజంలో ధైర్యంగా జీవించవచ్చు అనే భరోసాను కల్పిస్తున్నామన్నారు. మహిళలపై అనుచితంగా ప్రవర్తించిన వేధింపులకు పాల్పడిన ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. అదే విధంగా 100 నెంబర్ కు ఫోన్ చెయ్యాలి. మహిళలకు భద్రత కల్పించేందుకు షీటీం బృందాలు జిల్లా వ్యాప్తంగా గట్టిగా నిఘా ఏర్పాటుసభ్యులు మామూలు జనం లాగా తిరుగుతూ అమ్మాయిలను అల్లరి చేసి పట్టుబడితే అక్కడే ఉక్కు పాదం మోపుతున్నారని తెలిపారు. మొదటిసారి పట్టుబడితే వారి తల్లిదండ్రులను సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తామని అన్నారు. ఎవరైనా ఆకతాయిలు మహిళలను బాలికలను వేధింపులకు గురి చేసినట్లయితే నేరుగా షీ టీం వాట్సాప్ నెంబర్ 8712686056కి ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. కుటుంబ సభ్యుల ఫోన్ నెంబర్ల మాదిరిగానే షీటీం ఫోన్ నెంబర్ ను గుర్తుంచుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఏఎస్ఐ ఎల్ సాలయ్య. హెడ్ కానిస్టేబుల్ ఎల్లారెడ్డి.భరోసా సెంటర్ నుంచి మౌనిక. కిరణమై. హెచ్ ఎం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రిన్సిపల్. సిబ్బందికారు పాల్గొన్నారు.



రాజిరెడ్డికి హైబిజ్ మీడియా అవార్డు

తెలంగాణం, హైదరాబాద్(జూలై 11): కొండాపూర్ లో జరిగిన హైబిజ్ టీవీ మీడియా అవార్డుల కార్యక్రమంలో ఇరిగేషన్ & సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఛానల్ వీసిక్స్ మేనేజర్ రామరం రాజిరెడ్డికి అవార్డును మంత్రి ఉత్తమ్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మీడియా ప్రధాన పాత్ర పోషిస్తుందని, మీడియాకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహరిస్తుందని వ్యాఖ్యానించారు.



ఉచిత మెగా వైద్య శిబిరం

ఇసుక అక్రమ రవాణా దారులపై కఠిన చర్యలు

అన్ని వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ సిస్టం

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

తెలంగాణం, సూర్యాపేట (జూలై 11): ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, షిఫ్టుల వారీగా విధులు కేటాయించి అక్రమ రవాణాలను అడ్డుకోవాలని కలెక్టర్ తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరంలో సాండ్ కోఆర్డినేషన్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు ఇసుక వాహనాలను చెక్ పోస్ట్ ల వద్ద కూడా పరిశీలించాలని కలెక్టర్ అన్నారు.

ప్రభుత్వంతో చేపడుతున్న నిర్మాణాలకు అభివృద్ధి పథకాలకు మాత్రమే ప్రభుత్వ అనుమతులతో ఇసుక రవాణా జరగాలని కలెక్టర్ తెలిపారు. జాజిరెడ్డిగూడెం వద్ద గల మూసి సబ్ మేర్జ్ వద్ద ప్రభుత్వ ఇసుక రీచ్ నుండి ఖమ్మంలో జరుగుతున్న మున్నేరు ప్రాజెక్ట్ కు 20,000 mts లకు సీనరెజ్ ప్రభుత్వానికి కట్టి ఇసుకను ప్రాజెక్టు నిర్మాణానికి రవాణ చేసారని, అలాగే శివన్నగూడెం ప్రాజెక్టులకు 7,500 mts లకు సినరెజ్ కట్టి ప్రాజెక్టు పనులకు ఇసుక రవాణా జరిగిందని అన్ని వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని జాజిరెడ్డిగూడెం నుండి ప్రాజెక్ట్ పనులకు ఇసుక రవాణా జరుగుతుందని ఇక్కడి నుండి ఇసుక రవాణా తీసుకుని వెళ్తున్న వాహనాలన్నిటికీ జిపిఎస్ ట్యాగ్ ద్వారా పరిశీలించాలని టీజీఎండిసి అధికారులకు కలెక్టర్ తెలిపారు.

ఇస్కరీచ్ల వద్ద అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలు పరివేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం మున్నేరు ప్రాజెక్టు, శివన్నగూడెం ప్రాజెక్టుకు వెళుతున్న ఇసుక వాహనాల రిపోర్టును ప్రతివారం అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత, ఆర్డిఓ వేణుమాధవ్ జాజిరెడ్డిగూడెం తాసిల్దార్ శ్రీనివాసరావు టీజీఎండిసి ఎల్ఐసి మైపాల్ రెడ్డి మైనింగ్ అధికారి విజయరామరాజు, ఇరిగేషన్ ఈ ఈ లక్ష్మారెడ్డి, చంద్రశేఖర్, గ్రౌండ్ వాటర్ డి డి సుధాకర్ రెడ్డి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పంట రుణాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

రుణ మంజూరులో బ్యాంకులు పోటీ పడాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



తెలంగాణం, సూర్యాపేట (జూలై 11): జిల్లాలో పంట రుణాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బ్యాంక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో ఎల్.డి.ఎం. సి.హెచ్. బాపూజీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బ్యాంక్ అధికారులు అర్హులైన రుణ లబ్ధిదారులకు సకాలంలో రుణాలు అందించాలని సూచించారు. వివిధ రకాల పంట సాగు చేసే రైతులకు పంట రుణాలు అందించాలన్నారు. జిల్లావ్యాప్తంగా లిట్రాసి క్యాంపులు చేపట్టి రైతులకు బ్యాంక్ రుణాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు ఇప్పటివరకు 526 కోట్ల రుణాలు అందచేసి జిల్లాను ముందుంచామని తెలిపారు. జిల్లాలో 2500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగులో ఉందని ఆదిశగా రైతులను ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. బ్యాంకులు రుణాల మంజూరులో అర్హులైన లబ్ధిదారులకు అందించినందుకు ఎల్.డి.ఎం ను ,బ్యాంక్ అధికారులను అభినందించారు. స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందించే దిశగా 589.52 లక్ష్యం కాగా 526.58 కోట్లలో రుణాలు అందచేసామని వృద్ధి 89.32 శాతం సాదించామని తెలిపారు. ఈసమావేశంలో ఆర్.బి.ఐ ఎల్.డి.ఓ సాయి తేజ, ఎస్ బి ఐ ఏ.జి.ఎం. ఉపేందర్ భాస్కర్, నాబార్డ్ జి.ఎం. సత్యనారాయణ, ఏపీజీవీబీ ఏ.జి.ఎం. విజయ భాస్కర్, డిఆర్డీఓ మధుసూదన్ రాజు, ఏ డి ఏ శ్రీధర్ రెడ్డి, పరిశ్రమల జీ యం సీతారాం నాయక్, సంక్షేమ అధికారులు శంకర్, అనసూర్య, జగదీశ్వర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేసిన ఆవుల రాజిరెడ్డి

తెలంగాణం, నర్సాపూర్ (జూలై 11): నర్సాపూర్ ఏఆర్ఆర్ క్యాంప్ కార్యాలయంలో కౌడిపల్లి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన వెంకగోని పెంటగౌడ్ అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు, చికిత్స కోసం రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ఓసీ నీ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అందజేసారు.